


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 03-11-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 48 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## సవస్దీ పీఎం మోదీ

# ప్రధానికి శుభాకాంక్షలు

### థాయిలాండ్‌లో మరో హౌడీ మోదీ .. బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని

### గురునానక్ జయంతి సందర్భంగా నాణెం విడుదల .. తిరుక్కురల్ ప్రత్యేక గ్రంథం ఆవిష్కరణ




బ్యాంకాక్: భారత్-థాయ్ లాండ్ మధ్య చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్ సీఈపీ) చర్యలు కొలిక్కి తెచ్చేందుకు ప్రధాని మోదీ బ్యాంకాక్ చేరుకున్నారు. మూడు రోజుల పాటు మోదీ ఇక్కడ పర్యటించనున్నారు. సోమవారం బ్యాంకాక్ లో ఆసియా పసిఫిక్ దేశాల సదస్సులో మోదీ పాల్గొననున్నారు. దీంతోపాటు మరో రెండు కీలక సదస్సుల్లోనూ పాల్గొంటారు. గురునానక్ 550వ జయంతిని సందర్భంగా థాయ్ లాండ్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమానికి హాజరవుతారు. అక్కడి భారతీయులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. దీంతోపాటు ఆదివారం థాయ్ ప్రధాని ప్రయుత్ ఛాన్తో మోదీ భేటీ అవుతారు. ఆసియా దేశాల మధ్య సహకారం పెంపొందించే లక్ష్యంతో మోదీ పర్యటన సాగనుంది.

అమెరికాలోని ఎన్నారైలో గత సెప్టెంబర్‌లో నిర్వహించిన హౌడీ మోదీ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిసేందుకు ఎన్నారైలు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. హ్యూస్టన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి దాదాపు 50 వేల

తరువాయి 2లో..

# కొత్త ఇండియా మ్యాప్ ఆవిష్కరణ

## ‖ 28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాలు ‖




న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్, లద్దాఖ్‌లు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటవడంతో భారత ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఇండియా మ్యాప్‌లో మార్పులు చేసింది. ఈ మార్పులతో కూడిన నూతన మ్యాప్‌ను శనివారం విడుదల చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనకు తెరపడిన రెండు రోజుల తరువాత ప్రభుత్వం ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. కాగా.. రెండు కేంద్రపాలిత ప్రాంతాలకూ లెఫ్టినెంట్ గవర్నర్‌లు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు.

ప్రస్తుతం భారత్‌లో 28 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి.

# ఏపీలో ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల బదిలీ




అమరావతి: ఏపీలో ముగ్గురు ఐఏఎస్ లు, ఇద్దరు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వెయిటింగ్ లో ఉన్న సతీశ్ చంద్రకు పోస్టింగ్ ఇచ్చింది. ఉన్నత విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సతీశ్ చంద్రకు పోస్టింగ్ ఇచ్చారు. గ్రామ, వార్డు వాలంటీర్ల విభాగం ఇన్ ఛార్జిగా కె.కన్నబాబును నియమించారు. ఐపీఎస్ అధికారి ఎన్.వి సురేంద్రబాబును ఎస్ పీఎఫ్ డైరెక్టర్ జనరల్ గా నియమించారు. సురేంద్రబాబు ఇసుక అక్రమ తవ్వకాలు, ఎక్సైజ్ వ్యవహారాలు చూడనున్నారు. ఐపీఎస్ అధికారి త్రిపాఠిని డీజీపీకి రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జే.ఎస్.వి. ప్రసాద్ ను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశించారు.

# ప్రపంచంలోనే మొదటి స్టీల్ బోటు



*ప్రపంచంలోనే మొట్ట మొదటి సారిగా మొత్తం స్టీల్‌తో ఓ బోటును తయారు చేశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో కొనసాగుతున్న 60వ ఫోర్ట్ లాడర్ డేల్ అంతర్జాతీయ బోట్ల ప్రదర్శనలో ఇది విశేషంగా ఆకర్షిస్తోంది.*

వార్త 8వ పేజీలో..

# ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన భారత్

భువనేశ్వర్: వచ్చే ఏడాది జరగనున్న టోక్యో ఒలింపికకు భారత మహిళా హాకీ జట్టు అర్హత సాధించింది. భువనేశ్వర్ వేదికగా జరిగిన ఒలింపిక్స్ క్వాలిఫయిర్ రెండో మ్యాచ్ లో యూఎస్ఏ చేతిలో 1-4 తేడాతో ఓడినా గోల్స్ లెక్కలతో భారత్ ఒలింపికకు బెర్త్ ఖరారు చేసుకుంది. ఇదే వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్ లో అమెరికాపై భారత్ 5-1 తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. దీంతో

తరువాయి 2లో..

# చంద్రబాబు, పవన్‌వి దిగజారుడు రాజకీయాలు

- ఉనికి కోసమే పవన్ లాంగ్ మార్చ్
- ఎక్కడా ఇసుక మాఫియా జరగరాదు
- వరదలు తగ్గగానే పుష్కలంగా ఇసుక
- జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్



తాడేపల్లి: అయిదేళ్ల చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో కొన్నికోట్ల మేర ఇసుక దందా నడిచిందని జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు పాలన అంతా కరవేనని ఆయన అన్నారు. మంత్రి అనిల్ కుమార్ శనివారమిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వరద కారణంగానే రాష్ట్రంలో ఇసుక కొరత ఉంది. ఎక్కడా ఇసుక మాఫియా జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. వరదలు తగ్గగానే పుష్కలంగా ఇసుక అందుబాటులోకి వస్తుంది. సీఎం జగన్ అధికారంలోకి రాగానే ప్రకృతి పరవశించింది. మంచి నేత ముఖ్యమంత్రి అయినందువల్లే 86శాతం రిజర్వాయర్లు నిండాయి. ఇంతకీ పవన్ కల్యాణ్ చేస్తోంది లాంగ్ మార్చా?... రాంగ్ మార్చా?. ఉనికి కోసమే ఆయన దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ఏ ప్రభుత్వం అయినా ఇసుకను దోచుకుంటుందా? అయిదేళ్లుగా ఎవరు ఇసుక మాఫియా చేశారో అందరికీ తెలుసు. అందుకే ప్రజలు చంద్రబాబుకు 23 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారు. ఏ రోజూ చంద్రబాబును పవన్ ప్రశ్నించిన దాఖలాలు లేవు. వాళ్లిద్దరూ కుమ్మక్కయ్యారు. చంద్రబాబు, పవన్‌ను సూటిగా అడుగుతున్నా?. విశాఖలో లాంగ్ మార్చ్ ఎందుకు చేస్తున్నారు?. కృష్ణా, గోదావరి, వంశధార ఒడ్డున చేయాలని కోరుతున్నా. రాష్ట్రంలో రైతులు సహా అందరూ సంతోషంగా ఉన్నారు. వారం, పదిరోజుల్లో ఇసుక కొరత

తరువాయి 2లో..

*జనసేనకు ఊహించని షాక్..*

# మాజీ మంత్రి పసుపులేటి రాజీనామా



( ఫైల్ ఫోటో )

విశాఖపట్నం: భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా నవంబర్ 3న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో లాంగ్ మార్చ్ తలపెట్టిన విషయం విదితమే. నేడు ఈ మార్చ్ జరగనుండగా విశాఖలో జనసేన పార్టీకి ఊహించని షాక్ తగిలింది. జనసేన కీలకనేత, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పంపారు. ఎన్నికలకు ముందు పవన్ సమక్షంలో పార్టీలో చేరిన బాలరాజు.. పాడేరు అసెంబ్లీ నుంచి పోటీకి దిగి ఓటమిపాలయ్యారు. ఈ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి భాగ్యలక్ష్మి గెలుపొందారు. కాగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల అనంతరం జనసేనకు చెందిన పలువురు నేతలు రాజీనామాలు చేసి బీజేపీ, వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

**రాజీనామా లేఖలో ఏముంది..!?**

ఐదు నెలలపాటు పార్టీలో మీతో ప్రయాణం చేసినందుకు.. సాదరంగా అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. కొన్ని నిర్ణయాలు వేదనాభరితమైనా, తీసుకోక తప్పనిసరి

తరువాయి 2లో..

# దైవజ్ఞుల సమ్మేళనం ప్రారంభం



వార్త 8వ పేజీలో..

# వాస్తవాలు తెలుసుకోవాలి

## టీడీపీని నమ్మి మోసపోయారు .. మంత్రి అవంతి



విశాఖపట్నం: భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా నవంబర్ 3న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో లాంగ్ మార్చ్ తలపెట్టిన విషయం విదితమే. అయితే లాంగ్ మార్చ్‌పై వైసీపీ మంత్రులు, నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

తాజాగా మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. లాంగ్ మార్చ్ చేసే ముందు పవన్ వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. కృష్ణా నదికి, గోదావరి నదికి ఇన్ని సార్లు వరదలు వస్తే ఇసుక ఎలా వస్తుంది..? అని మంత్రి సూటి ప్రశ్న సంధించారు.

టీడీపీ అధినేత చంద్రబాబుని నమ్మితే మోసపోవటం ఖాయమని.. ఆ విషయం పవన్ తెలుసుకోవాలని అవంతి సూచించారు.

ఇప్పటికే పవన్ సినిమాలు వదులుకుని నష్టపోగా.. టీడీపీని నమ్మి రాజకీయంగా మరింత నష్టపోయాడని ఆయన వ్యాఖ్యానించారు. దయచేసి ఇసుక కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం ఇసుక విషయంలో అవినీతి చేసింది కాబట్టే ఇప్పుడు కొత్త ఇసుక పాలసీ తీసుకువచ్చామని మంత్రి అవంతి స్పష్టం చేశారు.



# అందరికీ అందుబాటులో ఇసుక...

## శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం : నిర్మాణాలకు అవసరమైన ఇసుక ను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఇసుక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. శనివారం ఉదయం నర్సీపట్నం మండలం గబ్బాడా లో ఏర్పాటు చేసిన ఇసుక నిల్వ కేంద్రాన్ని శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక విక్రయాలకు సంబంధించి నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ప్రారంభించడం ద్వారా ఈ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానన్నారు. గత 10 సంవత్సరాల తర్వాత వర్షాలు అధికంగా కురవడం వలన అన్ని చెరువులు, రిజర్వాయర్లు ,నదులు నిండుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం అన్ని నదుల లో నీరు నిండుగా ఉండటం వలన ఈ ప్రాంత ప్రజల అవసరాల నిమిత్తం రాజమండ్రి నుండి ఇసుకను రప్పించడం జరిగిందన్నారు.15 రోజుల తర్వాత నీరు తగ్గిన పిమ్మట మనకు పుష్కలంగా ఇసుక లభ్యం అవుతుందన్నారు. మైన్స్ శాఖవారు ఇసుక ధరను ఫిక్స్ చేసి ఆన్లైన్లో పెట్టడం ద్వారా ప్రజలకు అవగాహన కలుగుతుందని తెలిపారు. కాబట్టి పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారి రోణంకి గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం వాల్టాచట్టంలో ఉన్న విధంగా పర్యావరణానికి ఇబ్బంది లేకుండా మన ప్రక ృతి సంపదను ఉపయోగించుకునే ఉద్దేశంతో, సుప్రీంకోర్టు ఉత్తర్వుల నను సరించి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతూ ఇసుకను తవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక లభ్యతకు సంబంధించి వరాహ, సర్పా, పెద్దేరు నదులను ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులతో పరిశీలించడం జరిగిందన్నారు. వర్షాలు ఎక్కువగా పడడం వల్ల ఇసుకను తీయడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున రాజమండ్రి నుండి రప్పించడం జరిగిందన్నారు. వాల్టా చట్టానికి అనుగుణంగా బ్రిడ్జిలు, ఆనకట్టల వద్ద 500 మీటర్ల వరకు తవ్వకాలు చేపట్టకూడదన్నారు. గట్టు లకు ఇరువైపులా అటూఇటూ 15 మీటర్ల వరకు ఇసుక తవ్వడానికి వీలు లేదని, మధ్యలో మాత్రమే తవ్వాల్సి ఉంటుందన్నా రు. ఇసుక విక్రయాల కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎక్కడైనా అక్రమంగా ఇసుకను బ్లాక్లో అమ్మకాలు జరుపు తున్నట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. ఇసుక ధరలు సంభందించి వెబ్ సైట్ ద్వారా, మరియు మీసేవ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చు నన్నారు. ఇసుక రవాణా ఖర్చులు, లోడ్ ను బట్టి ధరను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ చౌదరి ,అసిస్టెంట్ డైరెక్టర వెంకట్రావు, మినరల్ డెవలప్మెంట్ శాఖ ప్రాజెక్ట్ అధికారి శ్రీమన్నారాయణ, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# వెలుగు యానిమేటర్ల భిక్షాటన



దేవరాపల్లి : తమ కోర్కె లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వెలుగు యానిమేటర్లు శనివారం బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా యాని మేటర్లు సంఘము మండల అధ్యక్షులు ఎం. సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రాజకీయ వేధింపులు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు ఇస్తా మన్న 10 వేలు వేతనాన్ని వెంటనే విడుదల చేయా లన్నారు. తమ డిమాండ్స్ సాధన కోసం దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అందులో భాగంగా ఈ నెల 4,5 తేదీల్లో మండల కేంద్రంలో బిక్షాటన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు
# అన్న సమారాధన



విశాఖపట్నం : దొండపర్తి రామాలయం సమీపంలో గల ఆది మోహన్‌రెడ్డి గురుస్వామి భక్తిపీఠంలో అయ్యప్పస్వాములకు శనివారం ఉదయం వడి, మధ్యాహ్నాశీ భిక్ష, సాయంత్రం కైంకర్య ను సిరి వెంకటేశ్వర డవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్‌లో పని చేస్తున్న కె.కె.ఆర్ టీం సభ్యులు సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆది మోహన్ రెడ్డి గురుస్వామి, కె.కె.ఆర్ టీం లీడర్ ఆర్.కిరణ్ కుమార్ మరియు సభ్యులు పాల్గొన్నారు.



**నేటి సాయంత్రం ఆర్‌కె బీచ్‌లో రాష్ట్ర మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్ తలపెట్టిన మహారుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని కోరుతూ విలేకరులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బీహార్ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొనే చట్ పూజ (సూర్యభగవానుడు పూజ)లో వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే ఇన్‌ఛార్జిలతో వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ వైసీపీ శ్రేణులుతో పాల్గొన్నారు.**

# 93వ స్వచ్ఛ బ్రాండిక్స్



అచ్యుతాపురం : బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి ఆధ్వర్యంలో బ్రాండిక్స్ గేటు ముందు ప్రతి శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ్ బ్రాండిక్స్ కార్యక్రమంలో బాగంగా శనివారం హౌస్ కీపింగ్ స్టాఫ్ తో పాటు కొద్దిపాటి ఉద్యోగులు చెత్త ను ,పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచారు.

## విశాఖ ఏపిబీఎస్ఎస్ఎస్ అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా
## పి.శ్రావణ్ కుమార్, కె.వి.రామభద్రుడు



సింహాచలం : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంస్థ సమాఖ్య అడ్‌హాక్ కమిటీ విశాఖ సభ్యులుగా సింహాచల వాసి పేరి శ్రావణ్ కుమార్ మరియు విశాఖ నుంచి కె వి రామభద్రుడు ను తాత్కాలిక సభ్యులుగా నియమిస్తున్నట్లు కన్వీనర్ జె శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. గత కమిటీలో జరిగిన పొరపాట్లు వలన కమిటీని రద్దు చేశామని అప్పటి వరకు 13 జిల్లాలకు అడ్‌హాక్ కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాకి ఇద్దరు చొప్పున నియమించామని కొత్త కమిటీ మూడు నెలలో ఏర్పాటు చేసేవరకు నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర బ్రాహ్మణులు అందరినీ ఒకే తాటిపైకి తేవటానికి అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ జె శ్రీకాంత్ కమిటీ సభ్యులు పేరి శ్రావణ్ కుమార్, కె వి రామభద్రుడు, వి ఎస్ రఘుబాబు, రాకేష్, కొత్తపల్లి విజయ్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

## ఇది సీసీ రోడ్డా? మురికి కూపమా !?
# గత 5 సం॥లుగా ఈ సమస్య పరిష్కారం కాలేదని నివాసముంటున్న ప్రజల ఆందోళన



సబ్బవరం : మండల కేంద్రంలో ఆర్టీసి కాంప్లెక్స్ దగ్గరలో రాంబాబు గారి వీధిలో ఉన్న సిసి రోడ్డు మురికి కూపంలా తయారయ్యింది. ఇక్కడ నివాస ముంటున్న ప్రజలు సిసి రోడ్డు ఉన్నా ప్రయోజనం లేదని ఇది మురికి రోడ్డులా తయారయ్యిందని ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డుపై నడిచి వెళ్లడానికి చాలా కష్టంగా ఉంటుందని స్థానిక ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో సిసి రోడ్డు వేసారు. కాని అటు ఎత్తుగా ఇటువైపు ఎత్తుగా రోడ్డు వేసి మధ్యలో రోడ్డును పల్లం చేయడం వలన వర్షం పడితే నీరు ఎటూ వెళ్లకుండా ఉండడం వలన చెత్తా, చెదారం కలిసి కుళ్లి నీరుగా తయారవుతుందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పంచాయితీకి ఎన్నిమార్లు మొర పెట్లుకున్నా పంచాయితీ అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారే తప్పా ఏమీ చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కుళ్లు నీరు వలన దోమలు ఎక్కువై పోతు న్నాయని వాటి వలన డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వస్తున్నాయని స్థాని కులు ఆందోళన చెందుతున్నారు. విషజ్వరాల బారిన పడకుండా అధికార్లు న్యాయం చేయా లని ఈ సమస్యకు పరి ష్కారం చేయాలని పంచాయితీ అధికార్లను కోరుచున్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## సవస్దీ పీఎం మోదీ

మంది ఎన్నారైలు హాజరవగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇలాంటి కార్యక్రమాన్నే థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్వహించనున్నారు. థాయ్‌లాండ్‌లోని ఎన్నారైలో ప్రధాని మోదీతో సమావేశమయ్యేందుకు సవస్దీ పీఎం మోదీ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. భారత ఎంబసీ పర్యవేక్షించే ఈ కార్యక్రమం శనివారం సాయంత్రం 6 గంటలకు బ్యాంకాక్‌లో జరిగింది. సవస్దీ అంటే థాయ్ భాషలో శుభాకాంక్షలు చెప్పడం లేదా వీడ్కోలు చెప్పడం. ఈ సవస్దీ అనే పదం సంస్కృతంలోని స్వస్థి అనే పదం నుంచి వచ్చిందని చెబుతారు. స్వస్థి అంటే శ్రేయస్సు అని అర్థం. ఈ సందర్భంగా సిక్కుల మత గురువు గురునానక్ 550వ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం నాణేన్ని విడుదల చేశారు. మరోవైపు థాయ్ భాషలో అనువదించిన ప్రసిద్ధ తమిళ గ్రంథం తిరుక్కురల్‌ను ఆవిష్కరించారు. ఆదివారం థాయ్ ప్రధాని ప్రయూత్ చాన్ ఒ చా తో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇదిలాఉండగా.. ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సీఈపీ) కార్యక్రమం నేపథ్యంలో ప్రధాని మోదీ శనివారం ఉదయం థాయ్‌లాండ్ బయల్దేరి వెళ్లారు.

## చంద్రబాబు, పవన్‌వి దిగజారుడు రాజకీయాలు

తీరుస్తాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే పవన్ లాంగ్ మార్చ్ అంటున్నాడు. చంద్రబాబు హయాంలో ఎక్కడైనా ఒక్క ఇసుక లారీని సీజ్ చేశారా? ప్రభుత్వ పాలన పారదృకంగా నడస్తుంటే ఓర్వలేకపోతున్నారు. అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. టీడీపీకి అనుబంధ పార్టీగా జనసేన వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో నీటితో నిండి ఉన్న నదులు పవన్‌కు కనిపించడం లేదా?. ఇసుక పేరుతో చంద్రబాబు, పవన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. గత అయిదేళ్లు ఇసుక మాఫియా చేసిన దారుణాలపై ఎందుకు ప్రశ్నించలేదు. పవన్‌కు చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలి. సమస్య ఉంటే ముఖ్యమంత్రి వద్దకు వచ్చి చెప్పొచ్చుగా. అలా ఎందుకు చేయడం లేదు. వయసు మందగించి, అధికారం కోల్పోయి బాధ, వ్యథతో చంద్రబాబు ఆందోళనలో ఉన్నారు. మళ్లీ నన్నే రమ్మంటున్నారు అని ఆయన అంటుంటే రైతులు భయపడిపోతున్నారు. కొడుకును కొంగుచాటు బిడ్డలా కాపాడుకుంటూ.. దత్త పుత్రడితో లాంగ్ మార్చ్ అంటున్నారు. చంద్రబాబుతో స్నేహం చేస్తే జనసేనకు వచ్చే ఎన్నికలు కూడా కష్టమే. ఇప్పటికైనా పవన్ సొంత రాజకీయాలు చేసుకోవాలి అని మంత్రి అనిల్ కుమార్ హితవు పలికారు.

## మాజీ మంత్రి పసుపులేటి రాజీనామా

పరిస్థితి. ఈ క్షణం నుంచి నేను పార్టీలో కొనసాగలేనని తెలియజేస్తున్నాను అని పవన్‌కు రాసిన రాజీనామా లేఖలో బాలరాజు పేర్కొన్నారు.

ఏ పార్టీలో చేరతారో!?

ఇదిలా ఉంటే.. బాలరాజు పార్టీకి రాజీనామా చేయనున్నారని ముందు నుంచే వార్తలు వస్తున్నాయి. అంతేకాదు.. సార్వత్రిక ఎన్నికల అనంతరం బాలరాజు జనసేనకు దూరంగా వుంటూ వచ్చారు. కాగా.. రాజీనామా అనంతరం ఆయన ఏ పార్టీలో చేరతారనేది స్పష్టం కాలేదు. వైసీపీలో చేరనున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బీజేపీలో కానీ, టీడీపీలోగానీ చేరే అవకాశాలూ లేకపోలేదని మరి కొందరి వాదన. అయితే కొన్నాళ్లు రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ... గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించాలని పసుపులేటి భావిస్తున్నట్లు సమాచారం.

## ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన భారత్

రెండు మ్యాచుల్లో కలిపి మొత్తంగా భారత్ అమెరికా కంటే గోల్ ఆధిక్యంలో నిలవడటంతో రాణి సేన టోక్యో విమానం ఎక్కనుంది. మ్యాచ్ ఆరంభం నుంచే ప్రత్యర్థి జట్టు పైచేయి సాధించింది. ఐదో నిమిషంలోనే మగదన్ గోల్ కొట్టడంతో - అమెరికా ఖాతా తెరిచింది. మూడో క్వార్టర్ ముగిసేసరికి యూఎస్‌ఏ 4-0తో తిరుగులేని స్థితిలో నిలిచింది. భారత్ ఎంత ప్రయత్నించినా గోల్ సాధ్యపడలేదు. దూకుడుగా ఉన్న అమెరికా జట్టును చూసి భారత ఒలింపిక్స్ ఆశలకు గండిపడుతుందని భావించారంతా. కానీ, ఆఖరి క్వార్టర్ లో కెప్టెన్ రాణి రాంపాల్ గోల్ కొట్టడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత అమెరికా ప్రతిఘటించినా రాణిసేన ఎటువంటి అవకాశం ఇవ్వకుండా మ్యాచ్ ను ముగించింది.

# విలువలు వృత్తి ధర్మాలు విద్యలో తప్పక భోధించాలి



సింధియా(ములగాడ): జీవితంలో పాటించ వలసిన విలువలు, వివిధ వృత్తులలో ఆచరిం చవలసిన ధర్మాల గురించి విధ్యార్ధులకు చిన్న వయసు నుండి బోధించాలని జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ఆద్వర్యంలో నిర్వహించిన "విలువలు-వృత్తిధర్మాలు" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విలువలు ఆచరణకు సంబంధిం చినవని, మాటలకు సంబంధించినవి కావని అన్నారు. దానం చేసినవాడిని దాత అంటారు గాని, దానం కోసం మాట్లాడేవాడిని కాదని, అలాగే ప్రేమించేవాడిని ప్రేమికుడు అంటారు గాని ప్రేమ గురించి మాట్లాడేవాడిని కాదని అన్నారు. అలోచించేది, చెప్పేది, చేసేది ఒక్కటిగా ఉండడమే చిత్తశుద్ధి అని అన్నారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించిన వారిని ఎవ్వరూ నమ్మరని తెలిపారు. అనంతరం బి.ఎ.ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్ధినులు మానవతా విలువలపై తమ భావాలను పంచుకున్నారు. ప్రతిభావంతమైన అభిప్రాయాలను తెలియజేసినవారికి బహు మతుల, ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వై.అనసూయాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ, హేమలత, కరుణ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు గ్రేటర్ విశాఖ 11వ మహాసభలను జయప్రదం చేయాలి



సింధియా (ములగాడ): ఈ నెల 3, 4 తేదీలలో జరుగు సిఐటియు గ్రేటర్ విశాఖ 11వ మహాసభలను జయప్రదం చేయాలని హెచ్‌పిసియల్ కాంట్రాక్ట వర్క్స్ గౌరవ అధ్యక్షుడు యం. జగ్గునాయుడు పిలుపు నిచ్చారు. శనివారం హెచ్‌పిసియల్ సంస్థకు చెందిన మూడు గేట్లవద్ద కాంట్రాక్టు కార్మికులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10గం. నగరంలోని సరస్వతి పార్క్ నుంచి 10వేల మంది కార్మికులతో ప్రదర్శన ఉంటుందని అన్నారు. యూనియన్లకు ప్రాతినిద్యం వహిస్తున్న 500మంది కార్మిక నాయకులు ప్రతినిధులు ప్రతినిధుల మహాసభలో పాల్గొంటారని అన్నారు. ఈ ప్రదర్శన సరస్వతి పార్క్ నుంచి సెంట్రల్ పార్క్ వరకు కొనసాగుతుందని అన్నారు. అనంతరం రైల్వే న్యూకాలనీలోని సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో జరుగు మహాసభకు హాజరవుతారని అన్నారు. ప్రతీ మూడెళ్ళకొకసారి ఈ సమావేశాలు జరుగు తాయని అన్నారు. ఈ సమావేశాలలో భవిష్యత్ కార్యాచరణ పై చర్చ జరుగుతుందని అన్నారు. కేంద్రంలో మోది ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతుందని వాటిని తిప్పి కొట్టవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. అసంఘిటిత కార్మికులకు నెలకు రూ. 21వేల చెల్లించాలని ఉద్యోగ భద్రత పాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి,నగేష్, శ్రీను, బి.వెంకటేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. రక్షణ పొందండి

- వేగం మానుకో - ప్రాణం నిలుపుకో
- రహదారి భద్రత ప్లకార్డుల ప్రదర్శన
- వర్ణిక ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన సదస్సు



మద్దిలపాలెం: రోజు రోజుకూ పెరుగుతున్న రహదారి ప్రమాదాలను నివారించేందుకు, ప్రతీ ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వాహనచోదకుల్లో అవగాహన కల్పించేందుకు వర్ణిక హెటల్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్థులు శ్రీకారం చుట్టారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వర్ణిక హెటల్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ కళాశాలకు చెందిన విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై మద్దిలపాలెం కూడలిలో అవగాహన కల్పించారు. శనివారం ఉదయం మద్దిలపాలెం కూడలిలో హెటల్ మేనేజ్ మెంట్ విద్యార్థులు రహదారి భద్రతకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని యడల కలిగే నష్టాలను వివరించారు. హెల్మెట్ ధరించండి.. రక్షణ పొందండి ..... ' సీటు బెల్టు తప్పనిసరిగా ధరించండి..... యువతా మేలుకో - వేగం మానుకో - ప్రాణం నిలుపుకో.... భద్రతకు స్వాగతం పలుకుదాం- ప్రమాదాలకు స్వస్తి పలుకుదాం.... మద్యం సేవించి వాహనాలు నడపటం ప్రమాదకరం..... ట్రాఫిక్ నియమాలను పాటించండి... ప్రమాదాలను నివారించండి.... . అనే సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. హెల్మెట్ ధరించిన వాహనచోదకులను గుర్తించి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచినందుకు వారిని స్నేహపూర్వకంగా కలిసి ఒక గులాబీ, చాక్లెట్‌ను అందజేసి, తమ అభినందనలు తెలిపారు. అలానే హెల్మెట్ ధరించని పక్షంలో మరణాలు సంభవిస్తాయని తెలియ జేస్తూ అవగాహన కల్పించారు. సుమారు 3 గంటల పాటు మద్దిలపాలెం కూడలిలో నిల్చుని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వర్ణిక ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ అడప ప్రదీప్, వర్ణిక హెటల్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపల్ విజయారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించారు.

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు




విశాఖపట్నం : సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారిచ్చిన పిలుపు మేరకు వివిధ ప్రభుత్వ శాఖలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2019 తే: 28/10/19 నుండి 2/11/19 జరుగుచున్నవి. దీనిలో భాగముగా పతి, ఆదాయపు పన్ను ముఖ్య కమీషనర్ ఆధ్వర్యములో ఆదాయపు పన్ను విశాఖపట్టణము శాఖ తే: 1/11/2019న ఆదాయపు పన్ను కార్యాలయము ఇన్ఫినిటీ టవర్, శంకర మఠం రోడ్, విశాఖపట్నం నందు ఒక సమావేశము నిర్వహించారు . ఈ విజిలెన్సు అవగాహన వారోత్సవాలు 2014 నుండి ప్రతి ఏటా జరుగుచున్నవి. భారతదేశపు మొదటి గృహ శాఖా మంత్రి మరియు ఉప ప్రధాన మంత్రి కీర్తి శేషులు: సర్ధార్ వల్లభాయ్ పటేల్ సమగ్రతకి పెట్టింది పేరుగా మనమంతా భావిస్తాము. సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి అక్టోబర్ 31న వస్తుంది. అందువల్ల ప్రతి సంవత్సరము విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు అక్టోబర్ చివరి వారములో జరపబడుతాయి. ప్రతి సంవత్సరము ఈ అవగాహన వారోత్సవాలు పురస్కరించుకుని ఒక నినాదం ఇవ్వబడుతుంది. ఈ సంవత్సరము ఇచ్చిన నినాదం సమగ్రత - ఒక జీవన విధానం సదరు సమావేశానికి ముఖ్య అతిథిలుగా ప్రొ. ప్రసాద్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఆంధ్ర యూనివర్సిటీ మరియు గౌరవ అతిధులుగా రెవ. స్వామి హరికృపానందా, రామకృష్ణమఠం విశాఖపట్నము ఈ కార్యక్రమ పాల్గొన్నారు. సదరు సమావేశములో సిఆర్ పతి, ముఖ్య ఆదాయపు పన్ను కమీషనర్, శ్రీ ఓంకారేశ్వర్, ప్రధాన ఆదాయపు పన్ను కమిషనర్ (సెంట్రల్), విశాఖపట్నము, టిఎస్ఎన్ మూర్తి, ఐఆర్ఎస్ ఆదాయపు పన్ను కమీషనర్ (అప్పీల్స్) మరియు ఇతర సీనియర్ ఆదాయపు పన్ను అధికారులు మరియి సిబ్బంది ఈ కార్యక్రమములో పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు. ఈ సభలో మాట్లాడుతూ చీఫ్ గెస్ట్ అయిన ప్రొ.ప్రసాద్ రెడ్డి, వైస్ ఛాన్సలర్, ఆంధ్ర యూనివర్సిటీ సమగ్రత తాలూకా ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ సమగ్రత అనేది ప్రతి ఒకరి ఇంటినుంచి మొదలై ఒక అలవాటుగా మారి వారి జీవన విధానములో ఒక భాగముగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా ఆయన మానవాళి మనుగడ కోసము సమగ్రత అనేది ప్రతి ఒక్కరు కూడా ఆచరించవలసి వున్నది అని పిలుపునిచ్చారు.

కాబ్బటి, సమగ్రతకి మనం పెద్ద పీట వేయాలని పిలుపునిచ్చారు. ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని ఆదాయపు పన్ను శాఖవారు వ్యాస రచన, ఉచ్చారణ, నినాదాలు మొదలగు పోటీలను వివిధ పాఠశాలలలో, కళాశాలలలొ మరియు డిపార్టుమెంటు ఉద్యోగులకు నిర్వహించారు. సమావేశము చివరిలో పై పోటీలలో విజేతలకు ముఖ్య అతిధి, గౌరవ అతిధి, ముఖ్య ఆదాయపు పన్ను కమీషనర్ మొదలగు వారు బహుమతులను అందచేశారు.



**మద్దెలపాలెం దగ్గర ఉన్నటువంటి కూడలిలో ఏర్పాటు చేసిన స్టాపు బోర్డులు వెంటనే తొలగించాలని సిపి .కోరిన విశాఖ తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల రాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్ల అప్పారావు. రవి రెడ్డి గారు. పక్కి దివాకర్ . మాజీకార్పొరేటర్ జగుపల్లి అప్పల రాజు గారు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు వెంటనే వాటిని తొలగించాలని సీపీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.**

# నేడే పూర్వ విద్యార్థుల కలయిక

భీమునిపట్నం: స్థానిక నోవాటెల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల కలయిక జరగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 1980 నుంచి 89 వరకూ భీమిలి సెయింట్ ఆన్స్ ఎలిమెంటరీ,. ప్రాథమికోన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. నిర్వాహణ కమిటీ సభ్యులు ఎ.వి. రవికుమార్, ఎం.సాయి ఉమాశంకర్, ఎ.అంజనీ కుమార్, నాచు హరి, డి.సుకన్య లు ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న వారికి తెలియపరిచారు. ఈ పూర్వ విద్యార్థుల కలయికలో వివిధ రాష్ట్రాలలో, ప్రాంతాల్లో ఉన్న పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు. సుమారు వంద మంది పాల్గొననున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## 80మంది గీతం ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు

### రికార్డు దిశగా ప్రాంగణ నియామకాలు

సాగర్‌నగర్: ఇంజనీరింగ్‌తో పాటు ఎంబిఎ కోర్సు అభ్యసిస్తున్న గీతం విద్యార్థుల కోసం ప్రముఖ కార్పోరేట్ కంపెనీలు పోటీపడుతున్నాయి. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో గత వారం రోజులుగా జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో 80 మంది ఎంబిఎ విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ట్రైనింగ్-ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఉమాదేవి తెలిపారు. ప్రముఖ కార్పోరేట్ సంస్థలు ఐటిసి, ఆదిత్య బిర్లా, మేరికో, కోల్గేట్, హెచ్‌యుఎల్‌తో పాటు బ్యాంకింగ్ రంగానికి చెందిన ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్‌వెస్కో, ఇన్ఫోఎడ్జ్, నౌకరీ.కామ్ వంటివి ఈ ప్రాంగణ నియామకాలను నిర్వహించాయని అమె తెలిపారు. రానున్న రోజులలో యురోపియన్ కన్సల్టెన్సీ సంస్థ అలెన్ టెక్నాలజీతో పాటు టిసిఎస్, ఫ్లిప్‌కార్ట్ వంటి మరో 50 సంస్థ ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నాయని అమె పేర్కొన్నారు.ఎపికైన విద్యార్థులకు దాదాపు రూ.8 లక్షల వరకు వార్షిక వేతనం లభించనున్నదని వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభను ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అభినందించారు.

### శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో

## పలు సేవా కార్యక్రమాలు



విశాఖ సిటీ: కోల్‌కత్తా రికవరీ ట్రిబ్యునల్ కోర్టు న్యాయమూర్తి మాకిన శ్రీనివాసరావు శనివారం విశాఖ, వన్‌టౌన్లో ఉన్న శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధ వృద్ధాశ్రమంలో.. ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంచిపెట్టారు. పండ్లు, రొట్టెలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వృద్ధులైన తల్లితండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నేటి తరానికి ఆయన సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని హితువు పలికారు. బిడ్డల నిర్లక్ష్యంగా రోడ్డున పడి అనాధలుగా మారిన వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తోన్న వివేకానంద అనాధ వృద్ధ ఆశ్రమం నిర్వహకులను ఆయన అభినందించారు. సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని సంస్థ సభ్యులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎన్ పాత్రుడు, డీఎస్.అగర్వాల్, బండారు గజపతిస్వామి, చింతపల్లి పోతరాజు, సూరాడ అప్పారావు, వాసుపల్లి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం

## ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికుల విలవిల
## రుణాలు తీర్చలేమంటూ వాహనదారుల గగ్గోలు
## టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు



భీమునిపట్నం: స్థానిక టీడీపీ కార్యాలయం లో భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ వివిధ రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రధానంగా రాష్ట్రంలో ఇసుక కొరత కారణంగా అనేక వర్గాలకు చెందిన కార్మికులు రోడ్డున పడ్డారని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కొరత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు, వాటికి అనుబంధంగా ఉన్న వివిధ రకాల పనులు చేసుకొనే కార్మికులకు ఐదు నెలలుగా పనులు లేక నానా అవస్థలు పడుతున్నారని, కావలసినంత ఇసుక వనరులు రాష్ట్రములో ఉన్నప్పటికీ అధికార పక్షం నాయకులు కృత్రిమ%శీ%గా ఇసుక కొరతను సృష్టించి కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, రాష్ట్రములో దొరకని ఇసుక ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రంలో ఉండే ఇసుక ఎలా తరలిపోతుందని గంటా నూకరాజు ప్రశ్నించారు.

ఇసుక కొరత కారణంగా లారీ యజమానులు ఒక్కొక్క లారీకి 5 లక్షలు చొప్పున నష్టపోయారని, అదేవిధంగా రవాణా ఆటోలు, ట్రాక్టర్‌లు, రిక్షా యజమానులు వారు తీసుకొన్న వాహనంపై ఫైనాన్స్ కట్టలేక పోతున్నారని , షాప్ లవారు వ్యాపారాలు లేక అద్దెలు కట్టలేక, షాప్ లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేక షాప్ లను మూసివేసే పరిస్థితికి వచ్చారని, ఇలాంటి చర్యలు వలన రాష్ట్ర ప్రజలకు ఏ విధమైన సమాచారం ఇవ్వాలనుకుంటున్నారని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేసారు. ఇసుక కొరత కారణంగా ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక మంది పేదవారు జీవితాన్ని అతలాకుతలం చేశాయని గంటా నూకరాజు తెలియజేసారు.

40 వర్గాలకు చెందిన కార్మికులు మరియు దీనికి అనుబంధంగా ఉన్న షాప్ యజమానులు, షాప్ లో పనిచేసే కార్మికులు లాంటి కొన్ని లక్షల మంది కి పనిలేకుండా అప్పులు పాలు చేసిన ఏకైక ప్రభుత్వం ఒక్క వైసీపీ ప్రభుత్వం అని గంటా నూకరాజు తెలియజేసారు. కొత్త ఇసుక పాలసీ అని మోసం చేయకుండా తక్షణమే ఇసుకను విడుదల చేసి లక్షల మంది కార్మికులను ఆదుకోవాలని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, రాజగిరి రమణ, వి. వంశీ, జి. పోలిరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 25 లక్షల ఖైని, గుట్కా ప్యాకెట్ల దగ్ధం



మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి మరికావలస డంపింగ్ యార్డులో ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలైన గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, భీమిలి మరియు గ్రేటర్ విశాఖ సిటీ పరిధిలో తనిఖీల్లో పట్టుబడ్డ 5800 కేజీల నిషేధిత గుట్కా, కైని ప్యాకెట్లను శనివారశీ సాయంత్రం జాయింట్ కలెక్టర్ శివశంకర్ సమక్షంలో ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు జీవి. అప్పారావు, ఎం . కోటేశ్వరరావు, వేణుగోపాల్ Afc GAB నందాజీ, మరియు సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసి నిషేధిత కైని, గుట్కా ప్యాకెట్లు తగలబెట్టారు .

# నారా వారి బ్యానర్‌లో పవన్ కళ్యాణ్

## అనకాపల్లి ఎమ్మెల్యే అమర్‌నాథ్



విశాఖపట్నం: ఇసుక కొరతపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. శనివారం విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇసుక కొరత లేదని తాము ఎక్కడా చెప్పలేదని.. ఇసుక కృత్రిమ కొరత సృష్టించామని ప్రతిపక్షాలు మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. వరదల సమయంలో ఇసుక తీయడం ఎంత కష్టమో ఐదు కోట్ల ప్రజలకు తెలుసునన్నారు. పవన్‌కల్యాణ్ ఎన్నో బ్యానర్లలో నటించారని.. రాజకీయాల్లో మాత్రం ఒక్క నారా వారి బ్యానర్‌లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. 2016 జనవరి 26 న ప్రత్యేక హోదాపై కొవ్వొత్తుల ర్యాలీకి వస్తానన్న పవన్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌ది చెప్పిన మాటకు కట్టుబడే తత్వం కాదన్నారు. రేపు పవన్ చేయబోయే లాంగ్ మార్చ్ జనసేనకి లాస్ట్ మార్చ్ అన్నారు.

సినిమాలు ఎందుకు మానేశారో మొదట అర్థం కాలేదు..

మీరు పోటీ చేసిన గాజువాక ప్రజలకు ఎన్నికల తర్వాత ఎందుకు ముఖం చూపలేదు?

మీకు ఓటేసిన 57 వేల మంది గాజువాక ఓటర్లకి ఎన్నికల తర్వాత కలిసి కృతజ్ఞతలు తెలిపారా?

మీ సైన్యం జారిపోతున్నా మీరు ముందుకు వెళ్లడానికి చంద్రబాబు కారణం కాదా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. పవన్ సినిమాలు ఎందుకు మానేశారో మొదట అర్థం కాలేదని.. చంద్రబాబుకు ఇచ్చిన కాల్షీట్ల వలన వచ్చే రెమ్యునరేషన్ ఎక్కువగా ఉండటం వలనే సినిమాలు మానేశారని అర్థమైందన్నారు. ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని, అవి పవన్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

ఉద్దానం అంటూ తిరిగి ఏం ఉద్ధరించారు..

ఉద్దానం అంటూ తిరిగి బాధితులను ఏం ఉద్ధరించారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ఉద్దానం బాధితులకు రూ.10వేల పింఛన్‌తో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేశారన్నారు.

అయిదు నెలల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన సిఎం జగన్ పై ఓర్వలేనితనంతో విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ లాంగ్ మార్చ్‌కి ఇసుక డాన్ అచ్చెన్నాయుడు టీడీపీ తరపున ముఖ్య అతిథిగా వస్తున్నారనడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. మీరు లాంగ్ మార్చ్ చేసినా, పాకినా ప్రజలు విశ్వసించరన్నారు. మీది లాంగ్ మార్చ్ కాదని.. షార్ట్ మార్చేనని... మీకు లాంగ్ అనే పదం సూట్ కాదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ట్రాప్‌లో పవన్ ఎందుకు పడిపోయారో అర్థం కావటం లేదన్నారు. అక్రమ పోరాటాలను ప్రజలు విశ్వసించరన్నారు.

ఏపీ ప్రజల మేలు కోసం వైఎస్ జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నారన్నారు. భవన కార్మికులకి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ఇసుక కొరత తాత్కాలికమేనని అమర్‌నాథ్ తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## డాటా చౌర్యం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పౌరుల గోప్యతా హక్కును హరించే ప్రమాదం ఉందనే భయాందోళనలు మరోసారి ధ్రువపడ్డాయి. సెల్‌ఫోన్లను ఆధారంగా చేసుకొని కొందరు ప్రముఖ పౌరుల వివరాలన్నీ పలుదేశాల్లో సేకరించారనేది బయటపడ్డది. మనదేశంలోని పాత్రికేయులు, ఉద్యమకారులపై నిఘా సాగిందనేది కూడా దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఇజ్రాయెల్ సంస్థ ఎన్‌ఎస్‌ఓ రూపొందించిన నిఘా సాఫ్ట్‌వేర్ (స్పైవేర్) పెగాసస్ ద్వారా వాట్సప్‌ను ఆధారంగా చేసుకొని వివిధ దేశాలలోని కొందరు దౌత్యవేత్తలు తదితరుల గోప్యతను హరించారనేది వెల్లడైంది. నాలుగు ఖండాల్లో ఇరువై దేశాల్లోని పద్నాలుగు వందల ఫోన్లపై గత ఏప్రిల్, మే నెలల్లో నిఘా వేశారని తెలిసింది. ఈ విషయం బయటకు పొక్కడంతో వాట్సప్ మాతృ సంస్థయైన ఫేస్‌బుక్ స్పైవేర్‌ను అమ్ముకుంటున్న ఎన్‌ఎస్‌ఓపై అమెరికా కోర్టులో ఫిర్యాదు చేసింది. మన దేశ పౌరులపై కూడా నిఘా వేశారనేది బయటకు రావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా తమ వంతుగా వాట్సప్‌ను వివరణ కోరింది. తమ వినియోగదారుల గోప్యతను కాపాడే బాధ్యత వాట్సప్‌పై ఉన్నది. ప్రభుత్వం పౌరుల గోప్యతను పరిరక్షించడానికి కట్టుబడి ఉన్నదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఓ తమ స్పైవేర్‌ను వివిధ దేశాల ప్రభుత్వాలకు, గూఢచార సంస్థలకు అమ్ముకుంటుందే తప్ప, పౌరులపై నిఘా వేయవలసిన అవసరం ఆ సంస్థకు లేదు. తాము ప్రభుత్వాలకు, గూఢచార సంస్థలకు మాత్రమే ఈ స్పైవేర్‌ను అమ్ముతామని ఎన్‌ఎస్‌ఓ స్పష్టంగా చెబుతున్నది. ఏయే ప్రభుత్వాలు ఎం దుకు నిఘా వేశాయనే సందేహం తీరవలసి ఉన్నది. దీనికి తోడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గోప్యతను హరించడాన్ని నిరోధించడం ఎట్లా అనే చర్చ కూడా మళ్ళా మొదలైంది. ఇజ్రాయెల్ సంస్థ ఎన్‌ఎస్‌ఓ రూపొందించిన స్పైవేర్-పెగాసస్ అత్యాధునికమైనది. ఏదైనా ఒక ఫోన్ నెంబర్‌ను ఎంచుకొని ఆ వ్యక్తిపై నిఘా పెట్టడం అత్యంత సులభం. వాట్సప్ ద్వారా ఆ ఎంచుకున్న ఫోన్ నెంబరుకు మిస్‌డ్ వీడియో కాల్ పంపితే చాలు అనుసంధానం ఏర్పడుతుంది. ఈ లింక్ ద్వారా ఆ ఫోన్‌లో స్పైవేర్ తిష్టవేసుకుంటుంది. ఆ ఫోన్ ద్వారా ఆ వినియోగదారుడి పాస్‌వర్డ్స్, కాంటాక్ట్స్, టెక్స్ట్ మెసేజెస్, క్యాలెండర్ ఇన్‌ఫో, వాయిస్ కాల్స్ మొదలైనవన్నీ సేకరించుకోవచ్చు. ఫోన్ కెమెరాను కూడా అదుపులోకి తెచ్చుకొని ఆ పరిసరాలను చూడవచ్చు. జీపీఎస్ ద్వారా ఎక్కడ ఉన్నదీ తెలిసిపోతుంది. ఫోన్ వినియోగదారుల కదలికలు, సంభాషణ లు అన్నింటిపై నిఘా పెట్టవచ్చు. ఈ సాఫ్ట్‌వేర్ నిఘా పెట్టిన జాడలేవీ లేకుండా చేస్తుంది. సౌదీ అరేబియాలో యువరాజు నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తున్న ప్రముఖ పాత్రికేయుడు ఖషోగ్గిపై ఆ దేశ ప్రభుత్వం ఈ పెగాసస్ ద్వారానే నిఘా వేసింది. ఖషోగ్గి సంభాషణలు, కదలికలు తెలుసుకొని అతడిని ఘోరంగా ముక్కలుగా నరికి చంపించింది. ఈ హత్యపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో ఎన్‌ఎస్‌ఓ తమ స్పైవేర్‌ను సౌదీ ప్రభుత్వం వాడుకోకుండా రద్దు చేశామని ప్రకటించింది. అమెరికాతో సహా పలుదేశాల ప్రభుత్వాలు పౌరులపై నిఘా వేయడానికి వివిధ రకాల అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటున్నాయి. అమెరికాలోని ఉటాలో అతి పెద్ద సాంకేతిక నిఘా సంస్థ ఏర్పాటుకు నిర్ణయించినప్పుడే విమర్శలు వచ్చాయి. పౌరులు ఏవైనా వస్తువులు కొని రసీదు తీసుకున్నా, పార్కింగ్ స్థలంలో వాహనం నిలిపివేసినా, నెట్ వాడుకున్నా ప్రతి కదిలిక నమోదు అవుతుంది. ఇంతగా పౌరుల ప్రతి కదలిక నమోదు కావడం నిరంకుశ లక్షణమనే ఆందోళన వ్యక్తమైంది. ఇంతకూ ఈ నిఘా ఎవరు పెట్టారనేది ఇప్పటికీ జవాబు దొరుకని ప్రశ్న. సెల్‌ఫోన్లపై నిఘా పెట్టాలంటే ఎన్‌ఎస్‌ఓ సంస్థకు భారీ ఎత్తున సొమ్ము చెల్లించి సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ భారీ మొత్తం సాధారణ వ్యక్తులు చెల్లించడం జరిగే పనికాదు. హక్కుల ఉద్యమకారులపై, పాత్రికేయులపై నిఘా పెట్టవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుంది కానీ ప్రైవేట్ సంస్థలకు ఉండదు. ఇజ్రాయెల్, అమెరికా గూఢచార సంస్థల మధ్య ఉన్న సోదర బంధం తెలిసిందే. ఈ సంస్థలే కనుక ప్రపంచవ్యాప్తంగా ఈ గూఢచర్యానికి పాల్పడితే మన పౌరులపై నిఘా పెట్టినందుకు మన దేశం తీవ్రంగా పరిగణించాలె. మన దేశ పౌరులపై నిఘా కోసం స్పైవేర్‌ను ఉపయోగించింది మోదీ ప్రభుత్వమే అనేది కాంగ్రెస్ పార్టీ ఆరోపణ. బీజేపీ ప్రభుత్వం గోప్యతా హక్కును వ్యతిరేకించిందనీ, సుప్రీం కోర్టు అడ్డుకు నే వరకు కోట్లాది రూపాయలతో నిఘా వ్యవస్థను నిర్మించిందనీ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేస్తున్నది. ఈ ఆరోపణలు ఎంతవరకు వాస్తవమనే చర్చ ఎట్లా ఉన్నా సాంకేతిక పరిజ్ఞానం అంతకంతకూ అధునాతనంగా మారుతున్న తరుణంలో గోప్యతను కాపాడటానికి తదనుగుణంగా చట్టాలు రూపొందించుకోవడం అవసరం. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న డేటా పరిరక్షణ చట్టం కూడా ఈ నిఘాలను అరికట్టే రీతిలో లేదనే ఆందోళన వ్యక్తమవుతున్నది.

## సాఫ్ట్ ల్యాండింగ్ కల నిజం చేసిచూపుతాం

దిల్లీ: చంద్రయాన్-2తో కథ ముగియలేదని.. త్వరలో 'సాఫ్ట్ ల్యాండింగ్'ని నిజం చేసి చూపుతామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ శివన్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న నెలల్లో అనేక అత్యాధునిక శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. చంద్రయాన్-2 ప్రయోగం నుంచి సాంకేతికతపరంగా ఇస్రో ఎంతో అనుభవం గడించిందని తెలిపారు. దీంతో సమీప భవిష్యత్తులో సాఫ్ట్ ల్యాండింగ్ కలని నిజం చేసి తీరతామన్నారు. ఐఐటీ దిల్లీలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. 'ఆదిత్య ఎల్1' ఉపగ్రహం, మానవసహిత అంతరిక్ష యాత్రపై ప్రస్తుతం దృష్టి సారించామన్నారు. సూర్యుడిపై పరిశోధనల నిమిత్తం ఇస్రో ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సిద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. చిన్న ఉపగ్రహ - వాహక నౌకల (ఎస్ఎల్వీ) ప్రయోగానికి సర్వం సిద్ధమైందని శివన్ తెలిపారు. ఇది డిసెంబర్ లేదా - జనవరిలో తొలిసారి అంతరిక్షంలోకి దూసుకెళ్లనుందన్నారు. త్వరలో 'నావిక్ సిగ్నల్స్ మొబైల్ ఫోన్లకు - అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. భారత్ అభివృద్ధి చేస్తున్న సొంత ఉపగ్రహాధారిత నావిగేషన్ వ్యవస్థే నావిక్. దీని ఆధారంగా సమాజానికి ఉపయోగపడే అనేక అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి మార్గం సుగమమం అవుతుందన్నారు. డబ్బు కోసం కాకుండా అభిరుచులకనుగుణంగా లక్ష్యాల్ని ఎంచుకోవాలన్నారు. అలాగే ఐఐటీ దిల్లీలో 'స్పేస్ టెక్నాలజీ సెల్(ఎటోనీ)' నెలకొల్పడంపై ఇరు సంస్థల మధ్య ఈ కార్యక్రమంలో ఒప్పందం కుదిరింది. ఇప్పటికే ఐఐఎస్సీ బెంగళూరు, ఐఐటీ బాంబే లాంటి అత్యున్నత విద్యాసంస్థల్లో ఎటోనీని ఉన్న విషయం తెలిసిందే. ఇవి ఇస్రో చేస్తున్న పరిశోధనలు, ప్రయోగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

### రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం: కోటబొమ్మళిలో కేజీబీవీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్న రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ ఇంచార్జి పేరాడ తిలక్, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి దువ్వాడ వాణి, పనితీరుపై పరిశీలించారు. అనంతరం కోటబొమ్మలిలో విద్యార్థినిలతో కలిసి భోజనం చేస్తున్న రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాసు, టెక్కలి నియోజకవర్గ ఇంచార్జి పేరాడ తిలక్, కేజీబీవీ సరస్వతి, సిఆర్‌టిలు, ఇంటర్మీడియట్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా మహాసభలు

శ్రీకాకుళం సిటీః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా మహాసభలను ఈ నెల మూడో తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు కిల్లారి నారాయణరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వినరుమోహన్‌లు తెలిపారు. శుక్రవారం జెడ్‌పి అతిథిగ ృహంలో మహాసభలకు సంబంధించి సన్నాహక సహావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం పది గంటలకు నిర్వహించే జిల్లా ప్రథమ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రామసూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అస్కార్‌రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. అధికారులందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘుబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పద్మలోచనరావు, రాణాప్రతాప్, వి.శేఖర్‌రావు, జి.నీలాద్రిరావు, ఆర్.దామోదరరావు, స్టేట్ కో-ఆర్డినేటర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధే ధ్యేయం

శ్రీకాకుళం రూరల్ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు కుమారుడు రామ్‌మనోహార్ నాయుడు తెలిపారు. మండలంలోని సింగుపురం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు రూ.75 వేలు విలువ చేసే బెంచీలను అదే పంచాయతీ బగ్గువానిపేటకు చెందిన బగ్గు అప్పారావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామ్‌మనోహం నాయుడు మాట్లాడుతూ సిఎం జగన్ విద్యకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అనంతరం బగ్గు అప్పారావు, రామ్ మనోహర్ నాయుడులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుంచాల అప్పారావు, చిట్టి రవికుమార్, పొన్నాడ కూర్మారావు పాల్గొన్నారు.

## గంజికి గతిలేనోళ్లు.. బెంజీ కార్లలో తిరుగుతున్నారు

### చోడవరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



విశాఖపట్టణం : చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీతో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హడావుడి చేస్తున్నారని చోడవరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. జనసేన తేదివారం విశాఖలో తలపెట్టిన లాంగ్‌మార్చ్ కార్యక్రమం నేపథ్యంలో పవన్ కల్యాణ్‌ను ఉద్దేశిస్తూ ఆయన తీవ్ర విమర్శలు చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే.. నీ ఎన్నికల ఖర్చు కోసం చంద్రబాబు వద్ద వంద కోట్లు తీసుకుంది నిజం కాదా? ఆ డబ్బుతోనే నీవు భీమవరం, గాజువాకల్లో పోటీ చేయలేదా? ఇప్పుడు ఇసుక పేరుతో డ్రామాలాడుతున్నావు. గత ఐదేళ్లలో టీడీపీ నేతల దోపిడీ గురించి ఎందుకు లాంగ్‌మార్చ్ చేయలేదు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితో గోదావరి పుష్కరాల్లో అమాయకులు చనిపోతే లాంగ్‌మార్చ్ ఎందుకు చేయలేదు? చింతమనేని వనజాక్షిపై దాడి చేసినప్పుడు, కాల్ మనీ కేసులో ఆడవాళ్ల శీలం దోచుకున్నప్పుడు ఎందుకు లాంగ్ మార్చ్ చేయలేదుఅని ఎమెల్యే పవన్‌ను సూటిగా ప్రశ్నించారు. గంజికి కూడా గతిలేని కొందరు టీడీపీ నాయకులు ఇసుక దోపిడీతో నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారు. వర్షాల వల్ల ఇసుక తవ్వలేని పరిస్థితులు తలెత్తితే మీకు కనపడటం లేదా? ఇసుక అక్రమ రవాణా అంటున్నారు, ఎక్కడ జరుగుతుందో నిరూపించాలి. చంద్రబాబు డైరెక్షన్‌లో నువ్ నటిస్తున్నావు. నీ వృత్తి అదే కదా. మీ మధ్య ఒప్పందాన్ని బయటపెట్టాలి.

అందరినీ మోసం చేసిన చంద్రబాబును నువ్వు ఎలా నమ్ముతున్నావో అర్థం కావడం లేదు. సొంత పుత్రుడు పనికిరాడనే దత్తపుత్రుడివైన నిన్ను చంద్రబాబు ఉసిగొల్పుతున్నాడు.

ఎక్కడినుంచో వచ్చి విశాఖ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తే ఇక్కడి ప్రజలు అమాయకులు కారు అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## ఈకో ఫ్రెండ్లీ బాగ్స్ పంపిణీ



విశాఖసిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మధార డాల్ఫిన్ పబ్లిక్ స్కూల్‌లో నికిత చార్టిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈకో ఫ్రెండ్లీ బాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అందరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్లాస్టిక్‌కు విడనాడి ఇలాంటి బ్యాగ్‌లు వాడడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా కె కె రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో నికిత, కృష్ణరావు నికిత చార్టిబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కొరత తీర్చాలి : జనసేన నేత లక్ష్మీనారాయణ

అమరావతి: రాష్ట్రంలో ఇసుక కొరత తీవ్రంగా ఉందని, దీంతో ఎంతో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని జనసేన నేత లక్ష్మీనారాయణ అన్నారు.

ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఇసుక కొరత తీర్చాలని డిమాండ్‌చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం జీవన భృతి కింద 10వేలు ఇవ్వాలని అన్నారు. ఇసుకలో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పంచాంగం

మాసం : కార్తీక ; తిథి : సప్తమి తె.4.53; ఉత్తరాషాడ తె.3.44; ఉ.వ.10.54ల 12.35.

ఆదివారం 03-11-2019

**మేషం** : మీ ఆశయాలు, అభిరుచికి తగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు అధికం అవు తాయి. హామీలు, మధ్య వర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. వస్త్ర, బంగారు, వెండి రంగాల్లోని వారికి కలసివచ్చే కాలం. **వృషభం** : ఆధ్యాత్మిక, సేవా, సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చే సమయం ఆసన్నమవుతుందని గమనించండి. బంధుమిత్రులతో కలిసి దైవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. స్త్రీలకు పనిభారం అధికం అవుతుంది. **మిథునం** : ధనం విరివిగా వ్యయం అయినా సంతృప్తి, ప్రయోజనం ఉంటాయి. దైవ కార్యక్రమాలపట్ల ధ్యాస వహిస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల్లోని వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల్లోని వారికి పనిలో ఒత్తిడి, చికాకులు అధికం అవుతాయి. **కర్కాటకం** : మెలకువ వహించండి. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచండి. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమికులు అవగాహనా రాహిత్యం అనర్థాలకు దారి తీస్తుంది. కోర్టు పనులు వాయిదా పడతాయి. **సింహం** :ముఖ్యుల నుంచి అందిన ఆహ్వానాలు మీకు ఎంతో సంతృప్తినిస్తాయి. ఇతరులకు ధన వ్యయం, ధన సహాయం విషయంలో మెలకువ వహించండి. చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, పానీయ వ్యాపారులకు కలిసి రాగలదు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెలకువ అవసరం. ఉద్యోగస్తులకు అధికారుల నుంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయి. ప్రయోజనకరమైన విషయాలు చర్చించి సత్ఫలితాలు పొందుతారని చెప్పవచ్చు. రావలసిన ధనం అనుకోకుండా చేతికి అందుతుంది. పీచు, ఫోం, లెదర్ వ్యాపారస్తులకు శుభదాయకం. **తుల** : ఉద్యోగస్తులకు ఒత్తిడి, పనిభారం అధికం అవుతుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో, అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ అవసరం. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **వృశ్చికం** : నూతన వ్యాపారాలు, లీజు, ఏజెన్సీలకు సంబంధించిన వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. పెద్దలను ప్రముఖులను కలుసుకోగలుగుతారు. **ధనుస్సు** : రాజకీయ రంగాలలోని వారికి ప్రత్యర్థుల వల్ల సమస్యలు తప్పవు. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి శ్రమాధిక్యత, పనిభారం అధికం అవుతాయి. ఉన్నత వ్యక్తులతో పరిచయాలు మీ పురోభివృద్ధికి తోడ్పడుతాయి. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. నిరుద్యోగులు మిత్రుల ప్రోత్సాహంతో ఉపాధి పథకాలవైపు ఆసక్తి కనబరుస్తారు. **మకరం** : రావలసిన ధనం అందటంతో విలువైన వస్తువులు అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరుతుంది. బేకరీ, తినుబండారాల వ్యాపారులకు లాభదాయకం. పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఆశాజనకం. వృత్తులు, చిరు వ్యాపారులలో నూతన ఉత్సాహం కనిపిస్తుంది. కాంట్రాక్టర్లకు అధికారులతోను, కార్మికులతోనూ సమస్యలు తప్పవు. **కుంభం** : స్త్రీలకు ప్రతి విషయంలోనూ ఓర్పు, ఏకాగ్రత అవసరం. ఆడిటర్లకు, వైద్య రంగాల వారికి శ్రమాధిక్యత తప్పదు. ప్రేమికులకు పెద్దల నుంచి వ్యతిరేకత, ఇబ్బందులు తప్పవు. షేర్లు లాభదాయకంగా ఉంటాయి. విద్యార్థులకు వాహనం నడుపుతున్నప్పుడు మెలకువ అవసరం. దైవ, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. **మీనం** : ప్రైవేటు సంస్థలు, పత్రికా రంగంలోని వారికి అధికారులతో ఇబ్బందులు తప్పవు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. మీ మంచితనంతో ఇతరులను ఆకట్టుకుంటారు.

## పూడిమడకలో పేరుకుపోయిన చెత్తా పట్టించుకునే వారెవరు.....



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి ఉంది .గత నెల రోజుల నుండి చెత్తను తొలగించక పోవడంతో వర్షపు నీరు , మురికి నీరు చేరి దుర్గంధాన్ని వెదజల్లుతుంది.

చెత్తా చెదారం వలన దోమలు ఎక్కువ అవడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రత్యేకాధికారిగాని , పంచాయతీ అధికారులుగాని స్పందించి గ్రామాలలో తక్షణమే పారిశుధ్యం పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అప్పన్నను దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని శనివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభత్వ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మరియు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్ విజయవాడ సెంట్రల్ ఎం ఎల్ ఏ మల్లాది విష్ణు ఇతర వైసీపీ ప్రముఖులుదర్శించుకున్నారు సింహగిరి చేరుకున్న వీరికి దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి ఎం వెంకటేశ్వరరావు ఘనస్వాగతం పలికారు. అర్చకస్వా ములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.

అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అంద జేశారు.

**IN THE HONOURABLE COURT OF THE VII ADDL.DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**E.P. No.191 /2019 In AA No.417/2014**

Between:
M/s Shriram Transport Finance Co. Ltd.
Dabagardens Branch, Visakhapatnam. ...D.Hr.
And:
SRK Shipping & Logistics, Rep. by PB Kiran Kumar & another ... J.Drs.
To
**JDR-1**
SRK Shipping & Logistics,
Rep. by PB Kiran Kumar
Slo. Krishna Murthy,
D No.31-31-15/1, Ground Floor,
Dabagardens, Visakhapatnam

**E.P. NOTICE UNDER ORDER XXI RULE 22 OF CPC**

Take notice that the above named Petitioner/DHR has filed the above Execution Petition against you and you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above petition on at **10.30 AM on 12.12.2019.** In default of your appearance on that day the petition will be heard and determined in your absence.

**ADAPA VENKATESWARA RAO,**
Advocate
D.No.44-45-35, Narendra Nagar,
Visakhapatnam-16
**Cell : 9441206458**

Visakhapatnam
DT.31.10.2019


## రాయపురాజుపేటలో నేడు భూలోకమాంబ పండుగ

చోడవరం : మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో నేడు(ఆదివారం) భూలోక మాంబ అమ్మవారి పండుగ మహోత్స వాన్ని ఘనంగానిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## సచివాలయాలు పరిశీలన

చీడికాడ: మండలంలో ఎంపిక చేసిన పలు గ్రామ సచి వాలయాలను డివిజనల్ పంచాయితీ అధికారి టి.కొండలరావు శనివారం పరిశీలించారు. మండలంలోని వడ్డాది, కొత్తూరులో ప్రైవేటు భవనాన్ని అదనపు సచివాలయానికి పరిశీలించారు. బుచ్చెయ్యపేట, రాజాం, దిబ్బిడి, పెదపూడి గ్రామపంచాయితీలను పరిశీలించారు. పంచాయితీ కార్యాలయాలనే సచివాలయాలుగా మార్పు చేస్తున్నామని, కార్యాలయాలు లేనిచోట ప్రైవేటు భవనా లను అద్దెకు తీసుకుంటున్నామని డిఎల్‌పిఓ అన్నారు. సచివాల యాలలోనే ప్రజలకు పూర్తిస్థాయిలో అన్ని రకాల సేవలం దించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆయన వెంట ఈఓఆర్‌డి కెవిఎస్.నారాయణరావు ఉన్నారు.

## ఎన్ఏవోబీ బాధిత మహిళలు జలదీక్ష

ఎస్.రాయవరం : బంగారమ్మపాలెంనకు చెందిన మత్స్యకార మహిళలు జలదీక్ష చేపట్టారు. తమ గ్రామంలో గత 20రోజులుగా ఎన్ఎఓబిపై తమ డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా చేస్తున్నా కనీస స్పందన లేదన్నారు. డ్రెడ్జింగ్ పనులతో తమ జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, తమకు శాశ్వత పరిష్కారంగా జెట్టీ నిర్మాణాన్ని ఎక్కడ చేపడతారో లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వా లన్నారు. డ్రెడ్జింగ్ నిమిత్తం వేరొక నౌకరాగా డ్రెడ్జింగ్ పనులను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు.

## రాయితీపై కడక్‌నాథ్ కోళ్ల పంపిణీ

నాతవరం : ప్రభుత్వం రాయితీపై కడక్నాథ్ పెరటి కోళ్ల పంపిణీ చేస్తుందని నాతవరం ఏపీఎం పట్నాల మంగ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుమారు 21 రోజుల వయస్సు గల కడక్నాథ్ కోడి పిల్లలను రూ .150, 16 వారాల వయస్సు గల కోడిపెట్ట రూ 285కు ఇస్తామన్నారు. ఇది 220 నుంచి 275 వరకు గుడ్లు పెడుతుందన్నారు. తక్కువ శక్తి ఎక్కువగా ఉన్నందున మార్కెట్లో కడక్నాథ్ కోళ్ల మాంసం గుడ్లు మంచి గిరాకీ ఉందన్నారు. గత నెలలో కొంత మందికి పంపిణీ చేసిన కోళ్లు ఆరోగ్యంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. 21 రోజుల వయస్సు గల 45 కోడి పిల్లలు రూ 860 కు అందిస్తామన్నారు. ఈ సమాచారాన్ని గ్రామసభల ద్వారా డ్వాక్రా సంఘాలు మహిళలకు తెలియ జేశామన్నారు. వివరాలకు తమ కార్యాలయంలో, 9704600765 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

## పరవాడలో ఘనంగా ఎర్రన్న 7వ వర్ధంతి



పరవాడ : మండల కేంద్రమైనపరవాడ లో స్వర్గీయ శ్రీ కీ,,శే,,కింజరాపు ఎర్రంనాయుడు 7వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరవాడ రామసేన మరియు శ్రీలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. దీంట్లో భాగంగా పరవాడ మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు మరియు ఇతరులకు సుమారు వందమందికి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూండ్రపు సోము నాయుడు, పైల అప్పలనాయుడు, కె. నరసింగరావు, సిరిపురపు రాజేష్, టి. రాజేష్, కొండబాబు, వర్రీ హరి, కోటి, మహేష్, నాని, అశోక్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## ఇసుక సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నాయకులు

అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సమస్యను నివరించాలని కోరుతూ సిఐ టియు ఆధ్వర్యాన శనివారం ములి యగుడ, జంక్షన్ మూడు కూడలివద్ద ధర్నా కార్య క్రమం నిర్వహించడం జరిగింది భవన నిర్మాణ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని సిఐ టియు నాయకులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ లోకూడా ఇసుక సమస్యను పరిష్కరించి తాపీ మేస్త్రీలకు భవన నిర్మాణ కార్మికులకు పనికల్పించాలని, లేనిచో నెలకు 10,000 రుపా యలు భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిఐ టియు అనంతగిరి మండల నాయకులు దీసరి గంగ రాజు, సిపిఎం నాయకులు, కె.మొస్య, జె.సుబ్బారావు కార్మికులు, నాగేశ్వరరావు, రామకృష్ణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



అరకులోయ నియోజకవర్గం హుకుంపేట మండలం, పోడు భూమి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న నాయకులు సురేంద్ర, తదితరులు

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యేలు



విశాఖపట్నం : విశాఖ నగరంలో విష జ్వరాలు విజృంభి స్తున్నాయి. నగరంలోని ప్రాంతాలన్ని పారిశుధ్యం లోపించి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగర ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వాసు పల్లి గణేష్ కుమార్, గణ బాబులు జిల్లా కలెక్టర్ను కలిసి నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను వివరించారు. నగరంలో నెలకొన్న హెల్త్ ఎమర్జెన్సీ పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్యే వాసు పల్లి మాట్లాడుతూ వార్డులలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్ సాను కూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

## మాకవరపాలెంలో భవన నిర్మాణ కార్మికుల ర్యాలీ

మాకవరపాలెం ; ఇసుక లేక మూడునెలలుగా పస్తు లుంటున్న తమ కుటుంబాలను ప్రభుత్వమే ఆదు కోవాలని మాకవరపాలెం మండలంలోని భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేపట్టారు. మాకవరపాలెం, తామరం గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు శనివారం తామరం కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇసుక కొరత కారణంగా తమకు పనిలేకుండా పోయిందన్నారు. తాము పనిలోకి వెళ్లకపోవడంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టి తమను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు వినతులతో కూడిన వినతి పత్రాన్ని తహ సీల్దార్ రాణిఅమ్మాజీకి అందించారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ఇప్పటికే మాకవరపాలెం మండలంలోని పలు ఇసుకరీచ్‌లను అధికారులు పరిశీలించారని, కోటవురట్ల సమీ పంలో ఇసుకరీచ్ నుంచి ఇసుక అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటా మన్నారు. దీనిపై ఉన్నతాధి కారులకు సమా చారం అందించి, ఇసుక కొరతలేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



భవననిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రాణిఅమ్మాజీ

## అనారోగ్యంతో బాధపడుతున్న కుప్పిలి రవణమ్మను పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అనంతగిరి : మండలంలో గల గరుగు బిల్లి, పంచాయతీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుప్పిలి రవణమ్మ అనా రోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకొని శనివారం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పరా మర్శించి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బుచ్చి బాబు, మాజీ జెడ్పిటిసి కొట్యాడ అప్పా రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జన్ని అప్పారావు, బిడ్డ లక్ష్మణ రావు, పెద్ద బిడ్డ మాజీ ఎంపీటీసీ సోము నాయుడు, టోకురు మాజీ సర్పంచ్ దొన్ను తదితరులు పాల్గొన్నారు,

## 5న వేచలంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు

దేవరాపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేచలం గ్రామంలో ఈ నెల 5 న వాలీబాల్ జూనియర్ సెలక్షన్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఈర్ల గోవిందరావు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలు మేరకు వై ఎస్ ఆర్. ఎస్ జి ఎఫ్ జిల్లా వాలీబాల్ జూనియర్ సెలక్షన్ పోటీలను మంగళవారం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని హెచ్.ఎం.గోవిందరావు కోరారు.

## 4.9 ఎకరాల ప్రభుత్వ స్థలం పరిశీలన

ఎస్.రాయవరం : యలమంచిలి 100 పడకల ఆసుపత్రికి నూతన భవన సముదాయం నిర్మించుటకు స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు తులసీనగర ఆవల గల పండి కాలువ వద్దనున్న సుమారు 4.9 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి స్థానిక ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్‌లకు తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కృషి ఐకాన్ ఆసుపత్రి సిఈఓవై సీడీ నాయకులు ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికీ చేరవేయడంలో గ్రామవలంటీర్లు ముఖ్యపాత్ర పోషించాలి



గాజువాక : ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికీ చేరవేయడంలో గ్రామవలంటీర్లు ముఖ్యపాత్ర పోషించాలని మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డా. మళ్ళ విజయప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జీవీయంసీ 47వ వార్డు గుల్లలపాలెం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గ్రామ వలంటీర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మళ్ళ విజయప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు పారదర్శకంగా వ్యవహరించి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. ముందుగా గ్రామ వలంటీర్లకు ప్రభుత్వం రూ. 7500చొప్పున జీతాలను అందజేసిన సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం మళ్ళ మాట్లాడుతూ గ్రామ వలంటీర్ల వ్యవస్థతో అట్టడుగు స్థాయి వారికి నేరుగా ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ వలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారని, వలంటీర్లు ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరవేయాలని సూచించారు. 5వార్డుల వలంటీర్లకు సకాలంలో జీతాలు అందక ఇబ్బందిపడిన విషయాన్ని రాష్ట్రకాపునాడు ఉపాధ్యక్షుడు, వైకాపానేత పొట్టిమూర్తి మళ్ళ దృష్టికి తీసుకు వెళ్ళడంతో వలంటీర్లకు ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం నుంచి రూ. 7500చొప్పున జీతం అందించిన సంధర్భంగా వలంటీర్ల తరపున వైకాపా నేత పొట్టిమూర్తి మళ్ళాకు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పి.రాము, కన్నబాబు, పూడి మల్లేశ్వరరావు, జీవీయస్ఎన్‌రాజు, కొల్లి నూకరెడ్డి, సిఓలో తులసి, మహాదేవి, శ్రీనివాసరావు 5వార్డులకు చెందిన వలంటీర్లు తదితరుల పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో శ్రీవికాష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు ప్రధమ బహుమతి



గాజువాక : జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గాజువాక మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో శ్రీవికాష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు ప్రధమబహుమతి దక్కింది. ఈ పోటీలలో 10వ తరగతి చదువుతున్న నిఖిల్,9వ తరగతి చదువుతున్న వినీత, 8వ తరగతిచదువుతున్న బ్యూటీ బరేట్‌లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక, కరస్పాండెట్ చంద్రశేఖర్‌లు గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు.

## కమిటీలు పటిష్ట పరిచి ధర్మంపై అవగాహన పెంచాలి : నరసింహాచార్యులు




పరవాడ : ఏపీ పల్లెల్లోనూ హిందూ ధర్మ ప్రచార సమితులు ప్రతిష్ట పరిచి దేవాలయ కేంద్రంగా జరిగే కార్యక్రమాలు అధిక సంఖ్యలో కూడినదిగా చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ మూడు జిల్లాల ధర్మ ప్రచారక్ ఆర్. నరసింహాచార్యులు అన్నారు. పరవాడ మండల కేంద్రంలో శ్రీ మరిడిమాంబ కళ్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సమావేశం శనివారం నాడు నిర్వహించగా ఈ కార్యక్రమం మండల కన్వీనర్ చుక్కా సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఉత్తర కోస్తా జిల్లాల ధర్మ ప్రచారక్ నరసింహాచార్య మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి%హంట% ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో దేవాలయ కేంద్రంగా పలు సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇంటింటి ధర్మ ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో ధర్మంపై అవగాహన కల్పించడం జరిగిందని, కార్య క్రమాలు అధికసంఖ్యలో జరిపేందుకు గ్రామ స్థాయిలో సలహా సమితులు ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల మహిళ కన్వీనరు శ్రీమతి ఇందిరా దేవి మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన జిల్లా మహిళ సమావేశం ఎస్ రాయవరం మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి మండలం నుండి మహిళ కన్వీనర్, కో కన్వీనర్ లను హాజరుపరచాలని ధర్మ ప్రచారకులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ మళ్లీ మడుగుల నాగపేపర్ రాజు, బి వి రావు, బి ఎంఎస్ నుండి వానపల్లి సోమశేఖర్, అనకాపల్లి డివిజన్ కన్వీనర్ పోతు రంగారావు, మహిళా ప్రతినిధి ఎల్ ఎస్ ఎన్ మూర్తి, జిల్లా ధర్మ ప్రచారక్ గంగాధర్, డివిజన్ ధర్మ ప్రచారక్ పని కుమార్, మండల ధర్మ ప్రచారక్ వెన్నెల అప్పలనాయుడు, 22 మండలాల ధర్మ ప్రచారకులు హాజరయ్యారు.

## పోడు భూమి పట్టాలు, తారురోడ్లు మంజూరు చేయాలని
# గిరిజన సంఘం భారీ ర్యాలీ, ధర్నా



అనంతగిరి : హుకుంపేట మండలం లోని మత్స్య పురం పంచాయతీ దబ్బగరువు నుండి బూర్గులమీదుగా పాటి పల్లి వరకు 4 కోట్ల రూపాయల తో గతప్రభుత్వం హయాం లో మంజూరు అయిన తారు రోడ్డు పనులు అటవీ శాఖ నిబంధ నలు పేర అడ్డుపడటం తో పనులు ప్రారంభం కావటం లేదని, అటవీ హక్కుల చట్టం ప్రకారం రోడ్డు పనులు ప్రారంభం చేయాల్సి ఉన్న తారు రోడ్డు పనులు జరగటం లేదని వెంటనే ప్రారంభించాలని, మెరకచింత కూడలి నుండి డొంకిన వలస మీదుగా చీకు మద్దుల, వరకు కంగారు మామిడి, నుండి జర కొండ, వరకు తారు రోడ్డు గ్రాంట్ చేయాలని,పోడు భూముల కు పట్టాలు ఇవ్వాలని భీమవరం, బి.బొడ్డా పుట్టు,మత్స్య పురం, రాప,ఓల్డా, బూర్జ పంచాయతీల నుండి వందలాదిగా ప్రజలు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కీల్లో సురేంద్ర, మండల నాయకులు కొండల రావు, లక్ష్మణరావు, బాలకృష్ణ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం తహ సీల్దార్ కోటేశ్వరరావుకు పోడు పట్టా దరఖాస్తులు, ఎంపీడీవో ఇమ్మానుయేల్‌కు తారురోడ్లు, త్రాగు నీటి సమస్య, పాఠశాల భవనం తదితర సమస్యలపై వినతి పత్రం, మరియు, దరఖాస్తులు అందించడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో
# ఉషోదయ కళాశాల విద్యార్థుల ప్రతిభ



క్రీడాపోటీల విజేతలను అభినందిస్తున్న ఉషోదయ కళాశాల ఛైర్మన్ జె.రమణాజీ

చోడవరం : చోడవరం పట్టణంలో ఇటీవల నిర్వహించిన జూనియర్ కళాశాలల రాష్ట్ర స్థాయి సి.ఎం.కప్ పోటీలలో స్థానిక ఉషోదయ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడలలో ప్రతిభకనబరచిన పురుషుల విభాగంలో కోన యుగం దర్, శిలపరశెట్టి రాజు, బాలికల విభాగంలో బేరా సింధుసాయి మహాలక్ష్మిని కళాశాలల ఛైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, కరస్పాం డెంట్ జె.కృష్ణ కుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ వి. వాసు, ప్రిన్సిపాల్ వి.ఎస్.ఎస్. అప్పారావు, వైస్.ప్రిన్సిపాల్ వి.రామారావు, పి.డి. రామ్ కుమార్ అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# డిసెంబరు 14వతేదీన జాతీయ లోక్అదాలత్‌పై సమీక్షా సమావేశం



పెద్దాపురం : జిల్లా జడ్జి ఆదేశాల మేరకు శనివారం ఉదయం పెద్దాపురం కోర్టు ఆవరణలో వచ్చే నెల (డిసెంబరు) 14 వ తేదీన నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ కు పెద్దాపురం కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ఎస్హైలకు కాంపౌం డబుల్ కేసులు, ఎక్సైజ్ కేసుల టార్గెట్ పై పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సునందమ్మ, అదనపు జెఎఫ్ సి మేజిస్ట్రేట్ జ్యోష్ణాదేవి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, రెవెన్యూ ఎక్సైజ్ కృషి చేయాలని తెలపడం జరిగింది డిసెంబరు.14 వ తేదీన నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను న్యాయవాదులు, కక్షిదారులు పూర్తిగా వినియోగించుకోవలని సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న కుమార్ కోరారు. ఈ సమావేశంలో బార్ ప్రెసిడెంట్ వేదుల సుబ్రహ్మణ్యం పెద్దాపురం ఆర్డీవో ఎస్.మల్లి బాబు, డి.ఎస్.పి ఏ, శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్ లు, ఎక్సైజ్ అధికారులు మండల్ లీగల్ సర్వీసెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో లాంగ్‌మార్చ్ విజయవంతం చేయండి




చోడవరం : ప్రభుత్వం ఇసుక కొరత నివారించి, భవణ నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ నేడు జనసేన ఆధ్వర్యంలో విశాఖనగరంలో చేయతలపెట్టిన లాంగ్ మార్చ్ కార్యక్రమాన్ని భవణ నిర్మాణకార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని చోడవరం డివిజన్ స్థాయి భవణ నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కొసర తాతారావు కోరారు.స్థానిక సిద్ధి వినా యక ఆలయం వద్ద శని వారం భవణ నిర్మాణ కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా ఇసుక సరఫరా లేక భవణ నిర్మాణాలపై ఆధారపడిన కార్మికులు ఆకలితో రోడ్డున పడ్డాం న్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి కరువు భత్యం ఇప్పించాలని, అలాగే ఇసుక సమస్యను పరిష్కరించాలన్నారు. విశాఖలో జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ చేపట్టబోయే లాంగ్ మార్చ్ విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గుమ్మాల అమ్మతల్లి, కోన నూకరాజు, అనపర్తి విష్ణు, వరదా జగదీష్, చుక్క నాయుడు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు జాగ్రత్తగా పనిచేయండి : మల్లాడి



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ అధికారులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రభుత్వంతో సంబంధం లేకుండా తీసుకున్న పలు నిర్ణయాలు రానున్న రోజుల్లో అధికారులను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నాయని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. స్థానిక ఎర్రాగార్డెన్‌లో గల తన స్వగృహంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన అధికారులతో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారీ వ్యవహారాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ తలదూర్చి వ్యవహ రించకూడదని ఇప్పటికే కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని అయి నప్పటికీ కిరణ్ బేడి వ్యవహరిస్తున్న తీరు అధికారులను ఇబ్బంది పెట్టే విధంగా ఉందన్నారు. ఇప్పటికే కిరణ్‌బేడీ తీసుకున్న నిర్ణయాలు సరికాదని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి నారాయణ స్వామి కోర్టును ఆశ్రయించడం జరిగిందని కోర్టు తీర్పు అనంతరం ఎల్జి ఆదేశాలకు అనుకూలంగా పనిచేసిన అధికారులు ఇబ్బందులు ఎదురవ్వడం ఖాయమన్నారు. సమస్యలు పరిష్కరిస్తే పర్వాలేదని సమస్యలు కలగజేయటం సహించేది లేదన్నారు 800 గృహాలు కూల్చివేతకు సంబంధించి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రజా పనుల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరంగ నదిపాయ నుండి యానం ప్రాంతానికి వచ్చే వరద నీరు పై గవర్నర్ తీసుకున్న నిర్ణయం సరికాదని వరదకు అడ్డుకట్ట వేయాలని వరద నీరు రాకుండా వాల్ వెరపాటు పై ఇప్పటికే కేంద్రం నుంచి అధికారులు యానాంలో సర్వే చేసి ఫ్లేడ్ వాళ్ నిర్మాణానికి అనుకూలంగా రిపోర్ట్ అందించారని దీని ద్వారా యానాం ప్రాంతంలో వరదలను అరికట్టేందుకు వీలవుతుందని ఆయన అన్నారు.

**ఇసుక సమస్య పరిష్కరించాలని కోరుతూ**
**మంత్రి మల్లాడిని కోరిన కార్మికులు**

యానం నియోజకవర్గంలో ఏర్పడిన ఇసుక కొరత వల్ల వేలాది కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి లిఖిత పూర్వకమైన లేఖ రాయించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కార్మికులకు హామీ ఇచ్చారు స్థానిక ఎర్రా గార్డెన్ లో గల తన స్వగృహంలో ఈ మేరకు పరిపాలన అధికారి శివరాజ్ మీనా, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ రచన సింగ్, సిఐ భక్తవత్సలం సమక్షంలో కార్మికుల తో ఆయన మాట్లాడారు ఇసుక కొరత వల్ల సుమారు నాలుగు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఉపాధి పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే సమస్యలను పరిష్కరించే విధంగా నాలుగు రోజుల్లో చర్యలు చేపడతాం అని హామీ ఇచ్చారు.

# అన్నమాచార్య సంకీర్తనతో శ్రీనివాసుని కటాక్షం

**- పద్మశ్రీ డా.శోభారాజు**



విశాఖపట్నం : న్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్ నగర్ మెయిన్ రోడ్డు దరి శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం ఆధ్యాత్మికతను పంచింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక గాయని పద్మశ్రీ డా శోభా రాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనం తరం ఆమె భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నమాచార్య సంకీర్తనలతో శ్రీనువాసుని కటాక్షం లభించడమే కాకుండా మానసిక ప్రశాం తత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అన్నమాచార్యుని సంకీర్తన లను గానం చేస్తూ తమ జీవి తాలను ఆధ్యాత్మికంగా మలుచుకోవాలన్నారు. గత 19సంరాలుగా విశాఖ పట్నంలో అన్నమా చార్య భావన వాహిని విశాఖ నగర శాఖగా విరాజిల్లుతూ అన్న మాచార్య సంకీర్తన ప్రాచుర్యం కొరకు విశేషమైన ఆధ్యాత్మిక సంకీర్తనా సేవలను విశాఖవాసులకు అందిం చిందని తెలిపారు. విశాఖ నగర శాఖ నిర్వా హకులను అభినందించారు. నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు డా ద్వారం త్యాగరాజు శిష్య బృందం అన్నమాచార్య సంకీర్తనలు మధురంగా గానం చేసి సభికుల మన్ననలు పొందారు. ఈ కార్య క్రమంలో సంస్థ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజ శేఖర్, సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్. మూర్తి, ప్రోగ్రాం కో-కన్వీనర్స్ ఎ.అన్నపూర్ణ, జె.సోమ యాజులు, శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మేనేజర్ పవన్ కుమార్ ఆచార్య అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో సోమవారం అండర్-14 బాలుర
# జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు

చోడవరం : చోడవరం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రేపు(సోమవారం)ఎస్.జి.ఎఫ్ అండర్-14 బాలుర జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు సింగంపల్లి అప్పల నాయుడు తెలిపారు. జిల్లా విధ్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీ లలో 15 నియోజకవర్గాల నుంచి వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థులు పాల్గొంటా రన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పని సరిగా తమ యొక్క ఆధార్ కార్డు తీసుకు రావాలని, క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఆర్గనైజింగ్ శెక్రటరీ ఎల్.రమేష్ తెలిపారు.

## పవన్ కళ్యాణ్ భవన కార్మికుల హక్కుల కోసం
# ప్రకృతిపై లాంగ్‌మార్చ్ చేయడం హాస్యాస్పదంగా ఉంది



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడు లేనివిధంగా 'జననేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజారంజన్ పాలన చేస్తూ భారతదేశంలోనే అనుసరణీయమైన ముఖ్యమంత్రిగా పలు ప్రఖ్యాతులు ఈ రాష్ట్రానికి తన హామీలను నెరవేర్చటం ద్వారా ఇతర రాష్ట్రాలకు కూడా శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి మాకు కూడా ముఖ్యమంత్రి కావాలి అని ప్రజలందరూ నినాదిస్తున్న తరుణంలో ప్యాకేజీ పవణ్‌కళ్యాణ్ భవన కార్మికుల హక్కులకోసం అంటూ ప్రకృతిపె లాంగ్‌మార్చ చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆంధ్రాయూనివర్సిటీ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బి. కాంతారావు అన్నారు. వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి నిరుద్యోగులపట్ల తనకున్న కృతనిశ్చయంతో 1 లక్ష 39 వేల శాశ్వత గ్రామ సచి వాలయ ఉద్యోగాలను సుమారు 3 లక్షల 50 వేల వార్డు వాలంటరీ ఉద్యోగాలను సృష్టించి రాష్ట్రంలో నిరుద్యోగుల పట్ల తన నిబద్ధత శ్లేషనియం, ఆశావర్కర్లు జిల్లాలోని 3 వేల నుంచి 10 వేలు చేసినప్పుడు నీవు ఎక్కడ నిద్రపోతున్నావు. ఆర్‌టిసి కార్మికులను శాశ్వతంగా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన ఆర్.టి.సి. కార్మికుల వ్యక్తు లను చూచి వారికి ప్రభుత్వ విలీనం చేసి వారి జీవితకాలం వెలుగులు నింపించడం నీకు కనపడలేదా? ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకహోదా ఉద్యమంలో జగన్‌మోహన్‌రెడ్డి నీకు దమ్ముఉంటే పాల్గొంటావా అని ఉద్యమానికి పిలుపునిచ్చి ఎక్కడ దాక్కున్నావు నీవు! తగుదునమ్మ అని. (పచ్చకామెర్ల వ్యాధి వచ్చినవాడికి అన్ని పచ్చగానే కనపడతాయని) కాబట్టి విశాఖ ఇసుక ల్యాండ్ మార్చికి నీకు అందిన "పచ్చప్యాకేజీ" ఎంత? నిరుద్యోగులపట్ల తనకున్న ప్రణాళికతో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పరిశ్రమలలో స్థానికులకు 75% ఉద్యోగ కల్పన విషయంపై చట్టం చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి అన్న సంగతి నీకు తెలుసా? ఇంకా అనేకమయి నటువంటి భృహత్తర కార్యక్రమాలను రాయలుపాలిన కాలంలో రతనాలను రాసులు పోసి అమ్మే రాయలరాజ్యం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంతో రాబోతుందని ఏదోరకంగా మెచ్చుకోవటం మానేసి ప్రభుత్వాన్ని బురదచల్లే కార్య క్రమాన్ని మొదటి ప్రాధాన్యతగా పెట్టుకున్న పవన్‌కళ్యాణ్ ఈ రెండు నెలల కాల వ్యవధిలో వర్షాలు, వరదలు కారణంగా ఇసుకరీచ్‌లన్నీ జలమయం అయిన సంగతి నీకు తెలియదా ఈ రెండు నెలలు ఎక్కడున్నావు. ప్రకృతిలో వర్షిం చిన సంగతి మరిచావా? ఇన్ని విషయాలను మరిచి పవణ్ అంటే ప్యాకేజీ, కళ్యాణ్ అంటే పెళ్ళిళ్ళే ధ్యేయంగా పెట్టుకొని ఇసుకపై రాజకీయం చేసి అమాయకులై నటువంటి భవన నిర్మాణ కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేయడాన్ని ఖండిస్తున్నాము. లాంగ్ మార్చవల్ల ఇసుకపై చేస్తున్న నీచరాజకీయాన్ని ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బి.కాంతారావు, ఏయూ అధ్యక్షులు బి. మోహన్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయుకులు సి.హెచ్. క్రాంతికిరణ్, కె.సాయిక్రిష్ణ, భరత్, నిషేక్, లీలాకృష్ణ, సంజాయ్, వెంకటేశ్, తేజసాయి, లోకేష్, అశోక్ పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజిస్ బిల్లులు చెల్లించాలంటూ
# ఎంపిడివోకు వినతి



ఎంపిడివో దుర్గా శ్యామ్ సుందర్‌కు వినతి పత్రం అందిస్తున్న బాధితులు

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వ నిలిపివేసిన ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని కోరుతూ...

ఎంపిడివో దుర్గా శ్యామ్ సుందర్‌కు చోడవరం మండలంలోని పలువురు శనివారం వినతి పత్రం అందచేశారు.

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు.

# దళితులను ఎస్సీలుగా గుర్తించి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలి




అమలాపురం: ఇటీవల విశాఖపట్నంలో అనవులపై చర్చిల దాడులు జరుగుతాయన్న భావంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి చర్చిలకు రక్షణ కల్పించినందుకు ఆర్.ఎస్.ఎస్. నాయకులు ముఖ్యమంత్రి పై గొడవ చేయుడం సభబు కాదని ఇండియన్ మత స్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు పెలు వరప్రసాదరావు గవర్నర్ కు వినతి పత్రం అందజేశారని తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరొడ్డి హాయంలో 2009లో దళిత క్రైస్తవులకు ఎస్.సి. పోదా కల్పించాలని శాసనసభ, శాసన మండలిలో ఏకగ్రీవ తీర్మానము చేసి పార్లమెంటుకు పంపిన ఘనత డావై యస్ రాజశేఖరారెడ్డి దేనని ఆయన కొనియాడారు. 90 లక్షలు మంది వున్న దళిత అస్తవులకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా రాయితీలు కల్పించి రిజర్వువేషన్ కల్పించాలని, రిజర్వేషన్ లేక దళిత క్రైస్తవులు పేదలై నిరుపేదలుగా మారుతున్నారని వీరికి రిజర్వేవేషన్ కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యలపై పాజిటీగా స్పందించారని సి.ఎమ్‌ని అసెంబ్లీలో కలిసిన దళిత క్రైస్తవ నాయకులు నాయకులు పెంట వరప్రసాదరావు తెలిపారు. దళితులకు మత స్వేచ్ఛ హక్కుల రక్షణ కల్పించాలని, మత బోధదకులపై దాడులు అరికట్టాలి, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ జోక్యం చేసుకోవాలని తదితర డిమాండ్స్ చేశారు. ఈ సమావేశంలో కుమార్ , శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రెవన్యూ స్థలాల సేకరణపై ఆర్.డి.ఓ సమావేశం

అమలాపురం:, వచ్చే ఉగాధికి రాష్ట్ర ప్రభుత్వం ఉంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 25లక్షల ఇళ్ళ పట్టల పంపిణి కార్యక్రమాని దృష్టిలో పెట్టుకోని అన్ని మండలాల్లోను ప్రభుత్వ స్థలలాను గుర్తించడంలొ గ్రా రెవన్యూ అధికారులు ప్రత్యక దృష్టి పెట్టాలని అమలాపురం రెవన్యూ అధికారి బి.హెచ్చ్ భవాని శంకర్ ఆదేశించారు.

శుక్రవారం అమలాపురం మండల తహశిల్ధారు కార్యలయంలో గ్రామ రెవన్యూ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇళ్ళ స్థలాల సేకరణపై ఆర్‌డిఓ సమీక్షించారు.

అలాగే ప్రభుత్వ స్థలాల సేకరణపై గ్రామ రెవన్యూ అధికారులకు దిశ నిర్ధేశం చేసారు.

ఈసమావేశంలో అమలాపురం మండల తహశ్ధీరు కె.వి. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్.డి.ఓ



అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం సుదూర ప్రాంతాలనుండి వచ్చే రోగులకు వైద్యధికారులు నాణ్యమైన వైద్యం అందించాలని అమలాపురం రెవన్యూ డివిజనల్ ఆధాకారి బి.హెచ్చ్ భవాణిశంకర్ సూచించారు.శుక్రవారం అమలాపురం ఏరియా ఆసుపత్రిని ఆర్.డి.ఓ ఆకస్మితికంగా సందర్శించి ఆశుపత్రిలోని ప్రసూతివారు&ఢ బ్లెడ్‌బ్యాంక్ ,డయాలసిస్‌వార్డు,ే కజువాలిటి తదితంవార్డులన్ని ంటిని పరిశీలించి రోటులకు అందుతున్న వైద్యసేవాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్యసేవలు అందించటంలో వైద్యులు సకాలంలో స్పందించాలని ఆర్.డి.ఓ సూచించారు.రోగులకు మరింత నాణ్యమైన వైద్యన్ని అందించటానికి గాను ప్రతిపాదనుల సమర్పిస్తే జిల్లా కలక్టర్ ద్వారా సి.ఉస్.ఆర్ నిదులు నుండి వైద్య పరికరాలు సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోనడం జరుగుతుందన్నారు.

# ఆలిండియా విలువిద్య పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి ఆదికవి నన్నయ యూనివర్శిటీ లో జరిగిన అంతర కళాశాలల విలువిద్య పోటీలలో ప్రథమ స్థానంలో నిలచి ఆలిండియా విలువిద్య పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు.

ఆదికవి నన్నయ యూనివర్శిటీ రాజమహేంద్ర వరంలో అంతర కళాశాలల విలువిద్య పోటీలు అక్టోబర్ 31వ తేదీన జరిగాయి. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల లో బి.కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్.భార్గవిసుధాశిరిషా 30 మీటర్ల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి డిసెంబర్ నెలలో 26 నుండి 28 వరకు భువనేశ్వర్‌లో గల కిట్ యూనివర్శిటీలో జరగనున్న ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల విలువిద్య పోటీలకు ఎంపికైనట్లు ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్రీడాధికారులు తెలియజేశారు. చక్కని ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి బంగారు పతకం సాధించి, ఆలిండియా పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు అభినందించి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎన్.భార్గవిసుధాశిరిషాను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ఎన్.శేషా రెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణ దీపక్ రెడ్డి, ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరక్టర్ పి.శ్రీను మరియు తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు అభినందించారు.

# సెజ్ కోసం భూములిస్తే తాకట్టుపెట్టారు

## హైకోర్టుకు నివేదించిన ఏపీఐఐసీ

అమరావతి: బహుళ ఉత్పత్తుల ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు నిమిత్తం 2009లో కృష్ణపట్నం ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, చిల్లకూరు, కోట మండలాల్లో వేల ఎకరాల భూములు కేటాయించామని, ఆ సంస్థ ఆ భూములను తాకట్టుపెట్టి రూ.1,935 కోట్ల మేర రుణం తీసుకుని వ్యక్తిగత అవసరాలకు వాడుకుందని ఏపీఐఐసీ హైకోర్టుకు నివేదించింది. పదేళ్ల క్రితం భూములు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదంది. సెజ్ కింద భూములు పొందిన శ్రీసిటీలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, అక్కడ వేల మంది ఉపాధి పొందుతున్నారని వివరించింది. కాని 4,731 ఎకరాల భూములు పొందిన కేఐపీఎల్ మాత్రం, ఐదంతస్తుల భవనం తప్ప ఏమీ కట్టనందున భూ కేటాయింపులను రద్దు చేశామని తెలిపింది. భూ కేటాయింపుల రద్దును సవాల్ చేస్తూ కేఐపీఎల్ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా వారం రోజుల పాటు యథాతథస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏపీఐఐసీ శుక్రవారం కౌంటర్ దాఖలు చేసింది. అక్టోబర్ 25న ఇచ్చిన యథాతథస్థితి మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోర్టును అభ్యర్ధించింది.

# పదవీ విరమణ సత్కారం



విశాఖపట్నం: జీవీఎంసీలో పనిచేసి పదవి విరమణ చేసిన చిట్టిబాబుని విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం లో బానాల శ్రీను,పోతు సత్యనారాయణ, వెంగళ రావు, జి.వి.రమణి, ,సి.హెచ్.ఈశ్వరావు, కె.పి. రత్నాకర్, డి.శ్రీనివాస రావు, పి.సునీత, రాయుడు శ్రీను, హరిపట్నాయక్, జి.భాస్కర్ రెడ్డి,యన్. నాగేశ్వరావు, పద్మారెడ్డి, రామలక్ష్మి, చిన్నా,అమ్మాజీ, సుశీల, సుభాషిణి, లక్ష్మి,దమయంతి, రాధ,మాలతి, రత్న,తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



గండేపల్లి: తూర్పు గోదావరి జిల్లా సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నందు గలమెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 5 రోజుల కార్యశాలఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంవిజయవంతంగా ముగిసి ందని కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.కె.రామకృష్ణారావు తెలిపారు. ఈ కార్యశాలకు పి.జయకృష్ణ, మరియు ఈ.సి,ఈ.విభాగం నుండి షేక్ అన్వర్‌లు రిసోర్స్ పర్సన్స్‌గా పాల్గొని ఫ్యాకల్టీకి శిక్షణ ఇచ్చారని డా.రామకృష్ణారావు తెలిపారు. 5రోజుల కార్యశాల యందు "3డి ప్రింటింగ్","సాలిడ్ వర్క్స్"," అర్డుయినో ప్రొగ్రమింగ్" "రోబోటిక్స్" తదితర అంశాలపైశిక్షణ ఇవ్వడం జరిగిందని డా.టి.ఆర్. కృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆయావిభాగా లలో నూతన టెక్నాలజీని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు అందించే ందుకు ఆదిత్య యాజమాన్యం ఇటువంటి ఫ్యాకల్టీ డెవలోప్మెంట్ శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని అందులోభాగంగా 5రోజుల కార్యశాలను నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఉపాధ్యాయులు తమ పరిజ్ఞానాన్ని మరింత మెరుగు పర్చుకోవడానికి దోహద పడతాయని, ఉపాధ్యాయులు "ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్టు లను" అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఫ్యాకల్టీకి అభినందనలు తెలియజేస్తున్నానని, డా.ఎం.ఎస్.రెడ్డి అన్నారు.అనంతరం రిసోర్స్ పర్సన్స్ ను జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్.డా.ఆదిరెడ్డిరమేష్,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.రామకృష్ణ,విభాగ అధిపతులు టి.శ్రీరామ్, సాగర్, రాఘవేంద్ర యాదవ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు ధ్రువపత్రాలతో టోకరా .. నిందితుల అరెస్టు



అమలాపురం: తూర్పు గోదావరి జిల్లా అమలాపురం పట్టణంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని, కేసు దర్యాప్తులో ఉప్పలగుప్తం గ్రామానికి చెందిన మోటూరి చిన్న తాతయ్య నాయుడు అతని భార్య లక్ష్మి సరసమ్మలు ఇరువురు తప్పుడు నకిలీ భూమి పత్రాలు స ృష్టించి వాటితో బ్యాంకు వారిని మోసగించి కోటిన్నర రూపాయలు లోనుగా తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందని అమలాపురం డిఎస్‌పి మాసుం భాషా తెలిపారు. మోటూరి చిన్న తాతయ్య నాయుడు 2017 సంవత్సరంలో డబ్బులు అవసరం అయ్యే నకిలీ పత్రాలతో లోన్ తీసుకోవాలని దురుద్దేశంతో కాట్రేనికోన మండలం లోని కందికుప్ప విఆర్వో ఏసురత్నం, చిర్ర యానం విఆర్వో విష్ణుమూర్తి లను సంప్రదించి వారికి డబ్బు ఆశ చూపి భూమి ఉన్నట్లుగా తప్పుడు టైటిల్ డీడ్ బుక్ కావాలి అని అడుగగా దానికి వారు సరే అని వారి గ్రామాలలో ఉన్న 1-బి రిజిస్టర్ అడంగల్ లను పరిశీలించకుండా తప్పుడు సర్వే నెంబర్లతో తహశీల్దార్‌కి రిపోర్ట్ ఇచ్చి తద్వారా ఆన్లైన్లో వెబ్ పోర్టల్‌లో నమోదు చేయించారన్నారు. అలాగే 2018లో సదరు మోటూరి చిన్న తాతయ్య నాయుడు తనకు పరిచయం ఉన్న కామనగరువు విఆర్వో ప్రశాంత్ కుమార్ కు డబ్బు ఆశ చూపి భూమి లేకున్నా ఉన్నట్లుగా చూపి టైటిల్ డీడ్ బుక్ ఏర్పాటు చేయమని అడుగగా అందుకు ప్రశాంత్ కుమార్ సరైన ఒప్పుకుని రికార్డు లేని సర్వే నెంబర్లతో యాబై మూడు ఎకరాల భూమి ఉన్నట్లుగా రిపోర్టు ఇచ్చినాడు. కేసు విచారణలో ఇవన్నియు నిరూపణ అయిందని, ఈ మేరకు నిందితులను శనివారం అమలాపురంలోని ఎర్ర వంతెన వద్ద అరెస్టు చేయడం జరిగిందని డిఎస్‌పి వివరించారు. అదేవిధంగా 2018 సంవత్సరంలో అమలాపురం తాసిల్దార్ గారి ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన నా వంశీక ృష్ణ కూడా సదరు నకిలీ డాక్యుమెంట్లను వెబ్ పోర్టల్ నందు నమోదుచేసి తదుపరి డిలీట్ చేసినందుకు శనివారం మధ్యాహ్నం 12 గంట సమయంలో వంశీక ృష్ణను కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి అయిన మోటూరి చిన్న రాతయ్య నాయుడు భార్య లక్ష్మి నరసమ్మ పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ కేసులో మిగిలిన రెవిన్యూ మరియు రిజిస్టర్ ఆఫీస్ అధికారుల పాత్ర పై విచారణ కొనసాగుతున్నదని డిఎస్‌పి అన్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ శ్రీనివాసరావులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి ఆర్ధిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది

## మానికిరెడ్డి సత్యనారాయణ



కాకినాడ: అవినీతి దేశ ఆర్ధిక వ్యవస్థపై ప్రభావితం చేసి వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని మానికిరెడ్డి హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మానికి రెడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఎంఎస్‌ఎం క్యాంపస్‌లో జాతీయ సేవాపధకం, ఓఎన్‌జీసీ సంయుక్త ఆధ్వర్యంలోకాకినాడ గ్రామీణం పెనుమర్తి గ్రామంలో అవినీతి నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసదస్సుకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన మానికిరెడ్డి మాట్లాడుతూ అవినీతి చెదవంటిదని, అవినీతివలన కేంద్ర,రాష్ట్ర,స్థానిక సంస్థలఆర్ధిక వ్యవస్థపై ప్రభావితం చేసి ప్రతికూలంగా మారుస్తుందన్నారు.కాబట్టి యువత అవినీతిని పారదోలేందుకు నడుం బిగించానలి సూచించారు.అనంతరం ఓఎన్‌జీసీ జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్ మాలిక్ మాట్లాడుతూ యువత అవినీతిని వలన దేశానికి కలిగే నష్టాన్ని గ్రహించి అవినీతి రహిత సమాజంకోసం పాటుపడాలన్నారు. దీనికోసం సోషల్ మీడియా, ప్రసారమాధ్యమాలను ఉపయోగించాలన్నారు.

ప్రతి ఒక్కరు నిజాయితీగా జీవించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పధకం కార్యక్రమాధికారి డా.ఎల్. మధుకుమార్ గ్రామ ప్రజలు,విద్యార్థులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎ విగాధిపతి డా.శ్రీరామరాజు, పంచాయితీ కార్యదర్శి వైష్ణవి,దుర్గా ప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక విధానం నిరసిస్తూ తెదేపా ధర్నా



కాకినాడ: రాష్టంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ఇసుక స్పష్టమైన విధానం లేక భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు.అనుబంధ రంగాలు దివాళా అంచున పనిచేస్తున్నాయని తెలుగు దేశం పార్టీ విమర్శించింది. రాష్ట్రా పిలుపులో భాగంగా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు ,పిల్లి అనంత లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్టంలో లక్షలాది కార్మిక కుటుంబాలు రోడ్డు పాలయ్యాయన్నారు.అలాగే ఇసుక సరఫరా లేక భవన నిర్మాణ రంగంతో పాటు అనుబంధ రంగాలు రోడ్డున పడ్డాయని అన్నారు.ముఖ్యమంత్రికి ఇసుకపై అవగాహన లేక భవన నిర్మాణ దారులు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇసుక కొరత ఉన్నా ఇతర నగరాలకు తరలిపోతుందని ఆరోపించారు.తక్షణం ఇసుక సరఫరా పునరుద్దరించాలని పనులు కోల్పోయిన కార్మికులకు రూ.20వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు.కార్యక్రమంలో మేయర్ సుంకర పావని,కార్పొరేటర్లు ,తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగ దారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షుడుని కలిసిన సింహాచలం నాయకులు



సింహాచలం: వినియోగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ విశాఖపట్నం వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వికాస్ పాండే సమక్షంలో చినగదిలి మండల అధ్యక్షుడు విజినిగిరి. బాలభానుమూర్తి మరియు విశాఖ సిటీ జాయింట్ సెక్రటరీ లోగిశ. గణేష్ కలసి ఆయనకి శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిజరూపం ధర్షనం చిత్రపటంతో పాటు స్వామి వారి ప్రసాదం ఇచ్చి శుభాకాంక్షలు తెలయజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్లె శ్రీనివాసనాయుడు రాష్ట్ర కార్యదర్శి పి.ప్రసాద్ విజయనగరం టౌన్ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు పాల్గొన్నారు.

# అనారోగులకు ఆర్థిక సాయం



అమలాపురం: అనారోగ్యంతో బాధపడుతున్న కిమ్స్ ఆసుపత్రిలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎమర్జన్సీ కేర్‌లో చికిత్స పొందుతున్న తవిటికి పల్లాలమ్మను పరామర్శించి రూ.4వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆంధ్ర సేవా రత్న అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్ తెలిపారు. వైద్యం అందజేస్తున్న వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కరాటం నరసింహారావు, కె మనోహర్, నిమ్మకాయల ప్రకాష్, తవిటిక శ్రీను, కె సూరిబాబు, కె గణపతి తదితరులు పాల్గొన్నారు.

# బంపర్ డ్రా విజేతలు

## సీఎంఆర్ కాకినాడ



కాకినాడ : సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ బహుమతుల సంబరాలలో భాగంగా శనివారం సా. 7.00 గం.కు లక్కీడిప్ ద్వారా బంపర్ డ్రా విజేతలను ఎంపిక చేశారు. దసరా దీపావళి పురస్కరించుకుని స్థానిక టౌన్‌హాల్ రోడ్, కాకినాడ సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్‌లో గత నెల 25 నుండి ఈ నెల 1వ తేదీ వరకు బంపర్ బహుమతుల సంబరాలు నిర్వహించారు. రోజువారీ లక్కీడిప్, వీక్లీ డ్రాల ద్వారా సి.ఎం.ఆర్. యాజమాన్యం 50 లక్షల రూపాయల విలువ చేసే బహుమతులు ప్రకటించి విజేతలకు బహుమతులు అందజేసింది. ఇందులో భాగంగా టి.వి.లు, ఫ్రిడ్జ్లు, వాషింగ్ మెషిన్లు, గ్రైండర్లు, రైస్ కుక్కర్లు, ఫ్యా లు, మైక్రోవేవ్ వోవెన్లు బహుమతులుగా ఇవ్వడంతో పాటు మెగా డ్రాలో యమహా ఫ్యాసినో స్కూటీలు ప్రకటించి ఎంపికైన విజేతలకు అందచేసారు.

ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి. కరణం కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై బంపర్ డ్రా విజేతలను ఎంపిక చేసారు. అదేవిధంగా సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ బంపర్ డ్రాలో మారుతి ఆల్టో కారు విజేత - గౌతమ్ అశోక్ (ఎ.పి.ఎస్.పి. కాకినాడ). యమహా ఫ్యాషినో విజేతలు : 1) టి.దీపిక 2) కె.దేవి, 3) డి.ఎస్.ఎన్.రాజు, 4) బి. రాములమ్మ 5) ఎన్. సాయి మాదురి.



## సీఎంఆర్ రాజమహేంద్రవరం




రాజమహేంద్రవరం : సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ బహుమతుల సంబరాలలో భాగంగా శనివారం మ. 12. గంటలకు లక్కీడిప్ ద్వారా బంపర్ డ్రా విజేతలను ఎంపిక చేశారు.

దసరా దీపావళి పురస్కరించుకుని స్థానిక కోటగుమ్మం, రాజమహేంద్రవరం సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ లో గత నెల 25 నుండి ఈ నెల 1వ తేదీ వరకు బంపర్ బహుమతుల సంబరాలు నిర్వహించారు. రోజువారీ లక్కీడిప్, వీక్లీ డ్రాల ద్వారా సి.ఎం.ఆర్. యాజమాన్యం 50 లక్షల రూపాయల విలువ చేసే బహుమతులు ప్రకటించి విజేతలకు బహుమతులు అందజేసింది.

ఇందులో భాగంగా టి.వి.లు, ఫ్రిడ్జ్లు, వాషింగ్ మెషిన్లు, కొండలు, రైస్ కుక్కర్లు, ఫ్యా లు, మైక్రోవేవ్ వోవెన్లు బహుమతులుగా ఇవ్వడంతో పాటు మెగా డ్రాలో యమహా ఫ్యాసినో స్కూటీలు ప్రకటించి ఎంపికైన విజేతలకు అందచేసారు. ఈ కార్యక్రమానికి శ్రీఘకోళపు శివరామ సుబ్రహ్మణ్యం , రాజమహేంద్రవరం వై.ఎస్.ఆర్.సి.పి. కోఆర్డినేటర్ మరియు రౌతు సూర్యప్రకాశరావు, మాజీ శాసన సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై బంపర్ డ్రా విజేతలను ఎంపిక చేసారు.

ఈ బంపర్ డ్రాలో కాకినాడకు చెందిన కె.సత్యనారాయణ మారుతి ఆల్టో కారును గెలుపొందారు.

యమహా ఫ్యాషినో గెలుపొందిన విజేతలు 1) బి.వి.బి. సుమంత్ - మండపేట, 2) భానుమతి - రాజమండ్రి, 3) కె.మనోజ్ - కొవ్వూరు, 4) కె.కె. సౌజన్య - ఆచంట

# దైవజ్ఞుల సమ్మేళనం ప్రారంభం

### ముఖ్య అతిధులుగా హాజరైన శ్రీశ్రీశ్రీ స్వరూపనందేంద్ర సరస్వతి శ్రీ స్వత్మానందేంద్ర సరస్వతి స్వామి



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం కొండ దిగువ శ్రీదేవి కాంప్లెక్స్ నందు అర్చక ట్రైనింగ్ అకాడమీ వారి ఆధ్వర్యంలో దైవజ్ఞుల సమ్మేళనం ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మరియు శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ఇరు రాష్ట్రాల ప్రముఖ పంచాంగకర్తలు సుమారు 70 మంది పాల్గొన్నారు. వీరందరు పండుగలు, ఉత్సవాలు, ప్రభుత్వ సెలవులు మొదలుగునవి రూపొందించనున్నారు అని అధికారులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ స్పీకర్ కోన రఘపతి మరియు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్, విజయవాడ సెంట్రల్ ఎం ఎల్ ఏ మల్లాది విష్ణు, ఇతర వైసీపీ నాయకులు, దేవస్థానం అడిషనల్ కమీషనర్ కె రామచంద్ర మోహన్, ఈ ఓ ఎం. వెంకటేశ్వర్లు, ఇతర అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.



తెదేపా సీనియర్ నేత, దివంగత కింజరాపు ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా శనివారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నారా చంద్రబాబు నాయుడు ఎర్రంనాయుడు చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా అధ్యక్షుడు ఎల్ రమణ, ఇతర ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఉక్కులో ఘనంగా ముగిసిన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్-2019

## సమగ్రత- జీవిత మార్గం




గాజువాక: విశాఖ ఉక్కుకర్మాగారం ఆర్ఐఎన్ఎల్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28నుంచి నవంబర్ 2వ తేదీవరకు నిర్వహించిన విజిలెన్స్ అవేర్‌నేస్ వీక్-2019 కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్-2019 యొక్క థీమ్'' సమగ్రత- జీవిత మార్గం'' అనే అంశంతో ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉక్కునగరంలో ఆర్ఐఎన్ఎల్-విఎస్‌పి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ -2019 ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమగ్రత, నిజాయితీ జీవనవిధానంలో భాగంకావాలని అపుడే సంపూర్ణమైన విజయం సాధించడానికి వీలవుతుందని, ఈ విలువలను ప్రతీ ఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు. సంస్థ సి.యం.డి పి.కె.రథ్ మాట్లాడుతూ బాల్యం నుంచే సమగ్రతను జీవన విధానంగా అవలం బించుకోవాలని అన్నారు. సంస్థలో చాలామంది వాటాదారులుంటారని, వారికి తగిన న్యాయం జరిగేవిధంగా విజిలెన్స్ విభాగం ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఒక సంస్థకు విజిలెన్స్ ఒక ముఖ్యమైన సాధనం అని రథ్ పేర్కొన్నారు. నైతిక పద్ధతులను నిర్ధారించడంలో ప్రివెంటివ్ విజిలెన్స్, సర్వేలెన్స్ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ఆయన ఆభినందించారు. అనంతరం భారత రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి, ప్రధాని సందేశాలను ముఖ్య విజిలెన్స్ కమీషనర్ చదివి వినిపించారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఎన్ఎల్ ఛీఫ్ పి.జె విజయకర్ సంస్థ డైరెక్టర్లు కె.సి.దాస్, వి.వి.వేణుగోపాల్‌రావు, డి.కె.మహాంతీ, కె.కె.ఘోష్, ఎ.కె.సక్సేనా, మేనేజర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 91,20 కోట్లతో జిప్మెర్ నిర్మాణానికి అనుమతులు జారీ

### యానంలో పర్యటించిన సిపిడబ్ల్యుడి అధికారులు బృందం



యానం : యానయానాంట కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో జిప్మెర్ బ్రాంచ్ ఆసుపత్రిని నిర్మించేందుకు శనివారం అమరావతి కి చెందిన సిపిడబ్ల్యుడి అధికారుల బృందం యానం లో పర్యటించింది పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తో కలిసి ఆసుపత్రి నిర్మించే స్థలాన్ని పరిశీలించారు ఆసుపత్రి బ్రాంచ్ నిర్మాణానికి సంబంధించిన నమూనా డ్రాయింగ్ ను వారు పరిశీలించారు భవన నిర్మాణానికి , పరికరాలకు సంబంధించి ఇప్పటికే 91 కోటి 20 లక్షల రూపాయలు సంబంధించి అనుమతులు జారీ అయ్యాయని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు తక్షణమే నిర్మాణం చేపట్టి సకాలంలో ప్రజలకు అందుబాటులో లోకి వచ్చే విదంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ మేరకు ఈ బృందం పలు ప్రాంతాలను సందర్శించి నిర్మాణానికి సంబంధించిన చర్యలు యుద్ధ పాతిక న చేపడతామని అన్నారు

# ఆర్కే బీచ్‌లో మహారుద్రాభిషేకం

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి ఆధ్వర్యంలో..




విశాఖపట్నం : కాళీమాత ఆలయం ఎదురుగా జరుగు మహారుద్రాభిషేకం ఏర్పాట్లుపై మీడియా సమావేశం జరిగింది ఈ మీడియా సమావేశంలో విశాఖ ఎంపీ ఎంవివి త్యనారాయణ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం సమస్త మానవాళికి ఆయురారోగ్య ఐశ్వర్యములు భక్తి జ్ఞాన వైరాగ్యములు ప్రాప్తించాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన మహారుద్రాభిషేకానికి భక్తులందరూ రావాలని కోరారు ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలు మళ్ళ విజయప్రసాద్, అక్కరమాని విజయనిర్మల, కె.కె.రాజు, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

## విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి., ఎల్.కె.వి. రంగారావు



విశాఖ క్రైం : విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి., ఎల్.కె.వి.రంగారావు ఐ.పి.ఎస్., రేంజ్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది, అధికారులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా నీతి, నిజాయితీతో, నిబద్ధతతో తమ విధులు నిర్వహించాలని డి.ఐ.జి., ఈ ప్రకటన ద్వారా తెలియ జేస్తున్నారు.

ఇప్పటికే కొంతమంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని కొంతమందిని హెచ్చరించడం జరిగిందని అన్నారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణమే ప్రతి స్పందించి భాధితులకు న్యాయం జరిగే విధంగా చట్ట పరిధిలో వారికి సత్వర న్యాయం చేయడానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. విశాఖపట్నం రూరల్, విజయనగరం మరియు శ్రీకాకులం జిల్లాల పరిధిలో ప్రజలు తమకు స్థానిక పోలీసుస్టేషన్లో న్యాయం జరగలేదని అసంతృప్తి ఉన్నా నేరుగా స్థానిక డి.ఎస్.పి., లేదా జిల్లా ఎస్.పి.లను సంప్రదించాలని అన్నారు. కుల,మత, వర్గ, ప్రాంత వైశామ్యాలకు అతీతంగా పోలీసులు పనిచేయాలని. పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాదతో, ఓపికగా ఉండి వారి సమస్యపై సానుభూతితో చట్ట పరిధిలో వారికి శాంతన చేకూర్చే విధంగా భరోసా కల్పించాలని అన్నారు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మూడు జిల్లాల్లో ప్రతి సోమవారం, స్పందన కార్యక్రమములో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేసి తక్షణ సహాయం పొందాలని చట్ట పరిధిలో మీ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా పోలీసు అధికారులు మీకు అందుబాటులో ఉంటారని తెలియజేస్తున్నారు. ఫిర్యాదులు దారులయెడల నిజాయితీతో మెలగాలని ఎటువంటి అవినీతికి తావులేకుండా తమ పరిధిలో భాధితులకు న్యాయం చేయడమే తమ ఉద్యోగ పరమావధి అని ప్రతి పోలీసు అధికారి భావించాలని, అందుకు శాయశక్తుల కృషి చేసి పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకాన్ని పెంచేందుకు ఉద్యక్తులవ్వాలని డి.ఐ.జి., సూచించారు.

# ప్రపంచంలోనే మొదటి స్టీల్ బోటు



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా మొత్తం స్టీల్‌తో ఓ బోటును (యాట్)ను తయారు చేశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో కొనసాగుతున్న 60వ ఫోర్ట్ లాడర్ డేల్ అంతర్జాతీయ బోట్ల ప్రదర్శనలో ఇది విశేషంగా ఆకర్షిస్తోంది. తొమ్మిది వేల చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఈ బోటును మాన్షన్ యాట్‌గా నామకరణం చేశారు. ఇందులో ఐదు బెడ్ రూమ్‌లు, ఐదు బాత్ రూమ్‌లు ఉండగా, పలు ఇండోర్, అవుట్ డోర్ సిట్టింగ్‌లు ఉన్నాయి. పూర్తి స్టైయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసిన ఈ బోటు నిర్వహణ ఖర్చు ఫైబర్ గ్లాస్‌తోని తయారు చేసిన బోట నిర్వహణ ఖర్చుకన్నా 25 శాతం తక్కువని బోటు యజమాని బ్రూనో ఎడ్‌వర్డ్స్ తెలిపారు. దీన్ని కొనుగోలు చేసేందుకు పలువురు వ్యాపారులు పోటీ పడుతున్నారని చెప్పారు. అయితే దాని వెలెంతో చెప్పలేదు. 40 అడుగుల వెడల్పు, 85 అడుగుల పొడువు కలిగిన ఈ బోటులో 145 మంది హాయిగా ప్రయాణం చేయవచ్చని బ్రూనో ఎడ్‌వర్డ్స్ తెలిపారు. దీన్ని ప్రస్తుతం నీటికి 18 అడుగులపైన, నాలుగు హైడ్రాలిక్ పిల్లర్లపై అమర్చి ప్రదర్శనకు పెట్టారు.




Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com